10 YEAR ANNIVERSARY 2014 - 2024
పెన్ పవర్
గుంటూరు పల్నాడు తిరుపతి
బాపట్ల । ప్రకాశం । నెల్లూరు

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ



**పొన్నూరు పెన్ పవర్ నవంబర్ 9**

పట్టణానికి చెందిన నన్నపనేని శ్రీనివాసరావుకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఐదు లక్షల రూపాయల చెక్కును శనివారం ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్రకుమార్ అందజేశారు. శ్రీనివాసరావు గత కొంతకాలంగా అనారోగ్యం తో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక సహాయానికి ప్రభుత్వాన్ని ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు ప్రభుత్వానికి, ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# నా ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ము ధైర్యం ఉందా

జయర్రగొండపాలెం పోలీసులు తనపై కేసునమోదు
చేయడంపై స్పందించిన ఎమ్మెల్యే తాటిపర్తి
సబ్ కలెక్టర్ పట్టుకున్న అక్రమ రేషన్ బియ్యం ఎవ్వరివి,కేసులు ఎవరిపైన కట్టారని ప్రశ్న
పదిమంది అవినీతి వ్యాపారాల కోసం స్వంతపార్టిలోనే కుంపటి పెట్టింది నిజం కాదా..?
నీ పార్టి మాజి త్రి సభ్య కమీటి సభ్యుడే ఉధ్యోగానికి లంచం అడిగావని
ఇన్ చార్జిపై ఆరోపిస్తే పార్టి అదిష్టాన చర్యలేవి..?





**ఆర్ సి ఇన్ చార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ నవంబర్ 9**

యర్రగొండపాలెం నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం చేస్తున్నా అవినీతిపై ప్రశ్నించడం,వైసిపి నాయకులపై కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించడంపై నిలదీయడం తప్పా,నీ స్వంత కుంపటిలోని పదిమంది చేస్తున్నా అవినీతి వ్యాపారాలపై సమాధానం చెప్పే దమ్ము,ధైర్యం ఉందా అంటు స్ధానిక ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ద్వజం ఎత్తారు.శనివారం ఆయన క్యాంపు కార్యలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సానుభూతి పరులపై కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి సమర్ధించుకుంటుందని, ఎవరైనా హద్దు మీరి మాట్లాడితే ఉపేక్షించాల్సిన అవసరం లేదని అన్నారు. దుర్బుద్ధితో కావాలనే కేసులు బనాయించారు అనే ఉదాహరణ నాపై కేసు నమోదు అవ్వడమేనని,అసలు సూత్రదారులు తెరవెనుక ఉండి పాత్రదారులతో సిల్లి డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. రెండు రెళ్ళు నాలుగు అన్నందుకు ,తప్పులను బహిర్గతం చేస్తున్నందుకు, ప్రజాస్వామ్యానికి విరుద్దంగా బెదిరింపులకు పాల్పడటం చెల్లదని అన్నారు. ప్రభుత్వం చేస్తున్నటువంటి తప్పులను ప్రశ్నిస్తూ ప్రభుత్వం నుండి ప్రజలకు చేరాల్సిన ప్రతి విషయాన్ని ప్రతి పథకాన్ని దళారులకు చేరకుండా ప్రజలకు చేర్చడమే మా ఉద్దేశం మా లక్ష్యమని అన్నారు. టిడీపీ అధికారంలోకి వచ్చాక యర్రగొండపాలెం నియోజకవర్గంలో పోలీస్ స్టేషన్ లలో నమోదు చేసిన కేసులు ఎన్ని,వైసీపీ నాయకులు, కార్యకర్తలపై రౌడీ షీట్ లు నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేశారు.ఆవిషయాలను పోలీసుశాఖ అధికారులు బయట పెట్టాలన్నారు. సర్పంచ్ నిధులను డ్రా చేయకుండా అధికారులతో టీడీపీ ఇంచార్జి ఏరిక్షన్ బాబు అడ్డుకుంటున్నారని ఇక్కడ దోచుకునే సిస్టం కి నేను అడ్డుపడుతున్నాననే కారణంతో నాపై కక్ష్య కట్టి సూత్రధారులు తెరవెనుక ఉండి పాత్ర దారులతో మాట్లాడిస్తున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో ఎవరైతే పది మంది ఆర్థికంగా లాభపడి మాట్లాడుతున్నారో, నాపై కక్ష్య కట్టి విషాన్ని చిమ్మే ప్రయత్నం చేస్తున్నారో వారు తప్ప కూటమి ప్రభుత్వంలో హర్షిస్తున్న ఏ నాయకుడు,అయిన కార్యకర్త అయిన ఆ పార్టిలో ఉన్నాడా అని ప్రశ్నించారు. తెలుగుదేశం నాయకులు వ్యతిరేకిస్తూన్న పరిస్థితి మీ పార్టిలో నెలకొందని, మీ టిడిపి నియోజకవర్గ ఇన్ చార్జి ఏరిక్షన్ బాబు ఒక పోస్టుకి లక్ష యాభై వేలు డబ్బులు అడుగుతున్నాడని, దోర్నాల మండలంలో బహిరంగంగా ప్రెస్ మీట్ పెట్టాడంపై మీపార్టి అధినేతలు ఏమి చర్యలు తీసుకున్నారని, చంద్రబాబు, లోకేష్ ,పవన్ ని అడుగుతున్నానని ఇదేనా మీ ప్రజా రంజక పాలన అని ఎద్దేవా చేసారు. రెండు లారీల అక్రమ రేషన్ బియ్యం సబ్ కలెక్టర్ పట్టుకుంటే ఏమి చర్యలు తీసుకున్నారని పేదల నోటికాడి రేషన్ బియ్యాన్ని అక్రమ మార్గంలో గద్దల్లా తన్నుకుని పోతుంటే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏ చర్యలు తీసుకున్నారో ప్రజలకు తెలుపాలని అన్నారు. నేను పెట్టె పోస్టుల కింద టీడీపీ పెత్తందార్లు పెట్టిస్తున్న వ్యాఖ్యలపై ఎటువంటి చర్యలు పోలీసు శాఖ తీసుకుందని,చట్టం చంద్రబాబు,లోకేష్ ,పవన్ కళ్యాణ్ లకే వర్తిస్తుందా. జిల్లాఎస్పీని మేము అడుగుతున్నాం చట్టం లోకేష్ ,చంద్రబాబు, పవన్ లకు మాత్రమే వర్తిస్తుందా,వారికే విలువ ఉందా, ప్రజా బలంతో గెలిచిన ఎమ్మెల్యే పై చేస్తున్నా దుర్మార్గపు ప్రచారం పై మీకు బాధ్యత లేదా,ఎవరి మీద కేసులు కట్టారో పత్రికలకు విడుదల చేయాలని కోరారు. దమ్ము ధైర్యం ఉంటే అక్రమంగా తరలిస్తున్న రెండు లారీల రేషన్ బియ్యం ఏ గోడౌన్ నుండి పోయాయి , ఆ గోడౌన్ నిర్వహిస్తుంది ఎవరు ఆ కమిషన్ లు ఎవరికి పోతున్నాయి,లక్ష యాభై వేలు పోస్టుకు అడిగారు అని ఆధారాలు ఇచ్చారు వాటిపై వివరాలు బయట పెట్టాలని కోరారు. ఆగస్ట్ 5 న ఈనాడు పత్రికలో పేకాట క్లబ్ లపై వార్త వచ్చింది, ఆగస్ట్ 5 ఏబిఎన్ న్యూస్ ఛానెల్ లో ఆర్టికల్ వచ్చింది వీటిపై కూడా కేసులు కట్టారా, అనంతపురం టీడీపీ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతు చంద్రబాబు లోకేష్ కి చెప్పి పేకాట క్లబ్ లు తెస్తాను అన్నారని వారిపై కేసులు కట్టారా అని పోలీసు శాఖను ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పుడు ఎందుకు నామీద కక్ష్య సాదింపు చర్యలకు పాల్పడుతున్నారని,యర్రగొండపాలెం లో జరుగుతున్న అక్రమ అవినీతిపై పోరాడుతున్నందుకే నాపై కక్ష్యతో కేసు నమోదు చేయించారు,దీనిపై న్యాయ పోరాటం చేస్తామని కేసులకు భయపడే ప్రసక్తే లేదని,ఒక కేసుకి పది తప్పులను లెవనెత్తుతాం,ప్రతి శాఖలోలో మీరు చేస్తున్న అక్రమాలను అధికారులను అడ్డం పెట్టుకొని అధికార దుర్వినియోగం కు పాల్పడి అధికారులతో చేయిస్తున్న తప్పులను ఎండగడతామని హెచ్చరించారు. ఎన్ని నియమాకాలు జరిగాయో,ఎన్ని అక్రమ తొలగింపులు జరిగాయో, మంచినీటి ట్యాంకర్ తోలకుండా బిల్లులు చేయిస్తున్నారో వారందరికీ శిక్ష పడుతుందని, ఎవరిని వదిలి పెట్టే ప్రసక్తిలేదని, అలాగే ఎమ్మెల్యేగా తాను గెలిచినప్పటినుంటి ఏ అవినీతి చేసానో రుజువు చేయాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా సహాయకార్యదర్శి ఒంగోలు మూర్తిరెడ్డి,మాజి ఏ ఎంసి చైర్మేన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, జిల్లాపరిషత్ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సాబీర్ బాష,జడ్ పిటిసి చేదూరి విజయబాస్కర్ ,మండలపార్టి అధ్యక్షులు కొప్పర్తి ఒబుల్ రెడ్డి,సర్పంచ్ రామవత్ అరుణాబాయి,వైసిపి రైతు సంఘం నాయకులు యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి,ఆవుల వెంకటరెడ్డి, సత్తిరెడ్డి,తదితరులు పాల్గోన్నారు.



# వీధులలో పేరుకుపోతున్న చెత్త నిల్వలు

**గత నాలుగు రోజులుగా వీధులలో తిరుగని చెత్త సేకరణ వాహనాలు.**
**పారిశుధ్యలోపంతో ఆందోళన చెందుతున్న ప్రజలు.**
**స్వచ్ఛభారత్ కార్మికులను విధుల నుంచి తొలగించారంటూ ప్రచారం.**
**శనివారం కొన్ని వీధులలో చెత్తను సేకరించిన కార్మికులు.**

**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 9**

కొమరోలు పట్టణంలో గత నాలుగు రోజులుగా వీధులలో చెత్త సేకరణ నిలిచిపోవడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. కొమరోలు పట్టణంతోపాటు గోపానిపల్లి తదితర గ్రామాలలో చెత్త సేకరణకు కొమరోలు గ్రామపంచాయతీలో 9మంది స్వచ్ఛభారత్ కార్మికులు ,మరి కొంతమంది టెండర్లపై నియమించబడిన కార్మికులు పనిచేసేవారు .వారికి కేటాయించిన వీధులలో చెత్త సేకరణ వాహనాలతో ఉదయం 6 గంటల నుంచి పర్యటిస్తూ చెత్త సేకరణ చేసేవారు. కొందరు కార్మికులు ట్రాక్టర్ ద్వారా చెత్త సేకరణ చేస్తుండగా, మరి కొందరు ప్రభుత్వము కేటాయించిన చెత్త సేకరణ వాహనంతో చెత్త సేకరణ చేసేవారు. ఇంకొందరు కార్మికులు చెత్త సేకరణ రిక్షాలతో చెత్తను సేకరించేవారు. దీనితో ఉదయం 6 గంటల నుంచి వీధులలో విజిల్ మోతలు వినిపిస్తూ ఉండేవి . అయితే గత నాలుగు రోజులుగా వీధిలలో చెత్త సేకరణ నిలిచిపోయింది. దీనికి ఇళ్లలో చెత్త పేరుకుపోయి ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా శనివారం ఉదయం కొన్ని వీధులలో మాత్రం చెత్త సేకరణ జరిగినట్లుగా చెబుతున్నారు . చెత్త సేకరణ నిలిచిపోవుటకు గల కారణాలపై ఆరా తీయగా, గ్రామపంచాయతీలో సాధారణ నిధుల కొరత కారణంగా గత వారంలో 9 మంది స్వచ్ఛభారత్ కార్మికులను విధుల నుంచి తొలగించినట్లుగా తెలిసింది. వారి స్థానంలో త్వరగా మరో ముగ్గురిని త్వరలో నియమిస్తారని తెలిసింది. స్వచ్ఛభారత్ కార్మికులను విధుల నుంచి తొలగించిన కారణంగానే వీదులలో చెత్త సేకరణ కార్యక్రమాలు నిలిచిపోయాయని చెబుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న తమను తొలగించడంతో తాము ఉపాధి కోల్పోయామని స్వచ్ఛభారత్ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున పట్టణంలోని అన్ని వీధులలో చెత్త సేకరణ పనులను పునరుద్ధరించి వీధులలో పరిశుభ్రతను, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని పలు వీధుల ప్రజలు కోరుతున్నారు.

# డీఎస్సీకి ముందు మరోసారి టెట్..!

# లేదా టెట్ కమ్ టి ఆర్ టి...!!!



**ఇప్పటికే ప్రభుత్వం ముందు -ఓకే జిల్లా..,ఓకే డీఎస్సీ, వయో పరిమితి పెంపు డిమాండ్లు**
**ఆచితూచి అడుగు వేస్తున్న ప్రభుత్వం**
**1,81,405 మంది కుటుంబా ల ఆశలన్నీ మంత్రి లోకేష్ పైనే**
**ఏపీ టెట్ ఫలితాలతో ఆందో ళనలో అభ్యర్థులు**
**డిఎస్సీ నోటిఫికేషన్ వా యిదా తమ కోసం ఆలోచిం చేందుకేనా?, అని ఆశ**
**టెట్ కమ్ టి ఆర్ టి ప్రకటి స్తారేమోనని, నిరుద్యోగ ఉపా ధ్యాయ ఉద్యోగార్థుల ఎదురు చూపులు**
**సానుకూల నిర్ణయం తీసు కుంటే ప్రభుత్వానికి ఎంత మం చిపేరో,**
**ఏదైనా అనర్థం జరిగినా అంతే అప్రతిష్ట**

**చీరాల, నవంబర్ 09,పెన్ పవర్**

ఇటీవల విడుదలైన టెట్ ఫలితాలు, నిరుద్యోగ ఉ పాధ్యాయ ఉద్యోగార్దుల జీవి తాలను నిరాశ నిస్పృహలలో కి నెట్టేశాయి. ఏం జరిగిందో తెలియదు కానీ, ఉపాధ్యాయ అర్హత పరీక్షల్లో,రాసినవారిలో ఇంచుమించు సగం మంది, అర్హత సాధించకపోవడం ప్ర శ్నార్ధకంగా మారింది.

**ప్రభుత్వ ప్రతిష్ట పై ప్రభావం...**

కూటమి ప్రభుత్వం తీసుకునే నిర్ణయం పై, టెట్ లో అర్హత సాధించలేని 1,81,705 నిరు ద్యోగ ఉపాధ్యాయ ఉద్యోగార్దు లభవిష్యత్తు ఆధారపడిఉంది. డీఎస్సీ లోపు మరోసారి టెట్, లేదా టెట్ కమ్ టి ఆర్ టి నిర్వ హించడం, అది కూడా కుదరని పక్షంలో, టెట్ లో క్వాలిఫై అయినా కాక పోయినా, డీఎస్సీ లో పోటీపడే అవకాశం ఇవ్వటం(గతంలో టెట్ మా ర్కులలో 20శాతం, డిఎస్సీలో సాధించిన మార్కులలో 80శా తం లెక్కించి, నియామకం చేప ట్టినట్లు టెట్ క్వాలిఫై కాని వారి కి ఆ 20శాతం తగ్గించి అవకా శం ఇస్తే, మిగిలిన 80 శాతానికి వారు పోటీపడే అవకాశం)ద్వా రా, కొంత వారికి ఉపశమనం కలిగే అవకాశం ఉంది.

**ఓటర్ల లెక్కన కూడా ప్రభు త్వం పై పరోక్ష ప్రభావం**

1,81,405 మంది నిరుద్యోగ ఉపాధ్యాయ ఉద్యోగార్థులంటే, ఓటర్ల లెక్కల చొప్పున చూసి నా, వారి కుటుంబ సభ్యులతో కలిపి, సుమారు 10లక్షల మం ది పై పరోక్ష ప్రభావం పడే అవ కాశం ఉంది. మరోసారి టెట్, లేదా టెట్ కమ్ టి ఆర్ టి నిర్వ హించి, వారికి కూడా డీఎస్సీ రాసే అవకాశాన్ని కల్పిస్తే, ప్రభుత్వానికి చాలా మంచి పేరు వచ్చే అవకాశంఉంది. ప్ర భుత్వం సానుకూలంగాస్పందిం చకపోయినా, నిరాశ,నిస్పృహ లలో ఎవరైనా ఆత్మహత్యలకు పాల్పడితే, ప్రభుత్వప్రతిష్టదెబ్బ తినే ప్రమాదం పొంచి ఉంది. మంత్రి నారా లోకేష్ సాను కూ లంగా స్పందించి, మరోసారి టెట్ లేదా టెట్ కమ్ టి ఆర్ టి నిర్వహించి తమకు న్యాయం చేస్తారన్న ఆశాభావాన్ని, ఇటీ వల టెట్ లో అర్హత సాధించలే ని, నిరుద్యోగఉపాధ్యాయ ఉ ద్యోగార్దులు వ్యక్తంచేస్తున్నారు.

**ఎన్నో ఏళ్లుగా నిరీక్షణ**

ఉపాధ్యాయ ఉద్యోగాన్ని సాధించాలనే లక్ష్యంతో, తమ ప్రాంతాలకు దూరంగా ఉన్న కోచింగ్ సెంటర్ లలో, ఎన్నో ఏళ్లుగా నానా అవస్థలు పడు తున్న, నిరుద్యోగ ఉపాధ్యా య ఉద్యోగార్థులు, నవంబర్ 4వ తేది విడుదలైన, 2024 టెట్ ఫలితాలతో, తీవ్ర ఆందో ళనలో మునిగిపోయారు. గత ప్రభుత్వవైఫల్యం వలన, ఎన్నో ఏళ్లుగా డీఎస్సీ నోటిఫికేషన్ లేక, ఎప్పుడు వస్తుందో తెలి యక, నరకయాతన అనుభ వించారు. ఈలోగా కూటమి ప్రభుత్వం అధికారం లోకి రావడం, టెట్, ఆ తర్వాత మెగా డీఎస్సీ ప్రకటించడంతో, నిరుద్యోగ ఉపాధ్యాయ ఉ ద్యోగార్థులలో ఆశలు చిగురిం చాయి. వయోపరిమితి దాటి పోతున్న నిరుద్యోగ ఉపాధ్యా య ఉద్యోగార్దులు, చావో.., రేవో.., అన్న చందాన, కుటుం బ సభ్యులకు దూరంగా ఉం టూ, కోచింగ్ సెంటర్లకే పరిమి తమై, యుద్ధ సైనికుల్లా, డీఎ స్సీ సాధించేందుకు, అహర్నిశ లు శ్రమిస్తున్నారు. కానీ ఈ లోగా నిర్వహించిన టెట్ లో అర్హత సాధించలేని వారు, అ యోమయంలోనూ, ఆందోళన లోనూ పడిపోయారు. ఒకవేళ టెట్ లో క్వాలిఫై కాకపోతే, ఇక మా జీవితం వృధా యేనా?, తర్వాత డీఎస్సీ ప్రకటించేది ఎప్పుడో.,అప్పటికి మా వయో పరిమితి దాటి పోతుందని, నిరాశ నిస్పృహలలో కూరుకు పోయారు. టెట్ క్వాలిఫై అయి తే, అందులో 20శాతం, మిగిలి న 80శాతం డిఎస్సీలో సాధిం చిన మార్కుల ఆధారంగా ఎం పికయ్యేలా, గతంలో టెట్ కమ్ టి ఆర్ టి నిర్వహించినట్లుగా, ఈసారి కూడా నిర్వహిస్తే, కొన్ని వేల మంది జీవితాలలో వెలు గు నింపిన ఘనత, మంత్రి నారా లోకేష్ కే దక్కుతుందని, వారు ఆశగా కోరుకుంటూ, లోకేష్ సారూ.., సాయం చే యండి సారూ...,మాకు మీరే దిక్కు..., అంటూ.., వేడుకుం టున్నారు.

**కేవలం టెట్ లో 50.79 శా తం మాత్రమే అర్హత సాధించ డం తోనే సమస్య...:** ఏపీ టెట్ జూలై2024 పరీక్షకు, 3,68,661 మంది హాజరు కా గా,వారిలో కేవలం 50.79 శా తంమంది అనగా 1,87,256 మాత్రమే,టెట్ క్వాలిఫైఅయ్యా రు. అంటే ఇంచుమించు సగం మంది మాత్రమే ఉపాధ్యాయ అర్హత పరీక్ష గట్టెక్కారు. ఒక వేళ టెట్ క్వాలిఫై అయినవారే, డిఎస్సీ రాసేందుకు అర్హులైతే, మిగిలిన సగం మంది పరిస్థితి అంధకారమయంగా మారనుం ది. అదే టెట్ కమ్ టిఆర్ టి నిర్వహిస్తే,మరోసారి టెట్ లో, క్వాలిఫై కాని అభ్యర్థులందరికీ కూడా, మరోసారి టెట్ లో క్వా లిఫై అయ్యేందుకు, ప్రయత్నిం చే అవకాశం ఇచ్చిన ఘనత, కూటమి ప్రభుత్వంకు దక్కుట మేకాకుండా,జీవితాంతం నిరు ద్యోగ ఉపాధ్యాయ ఉద్యోగార్దు లు రుణపడే అవకాశం ఉంది. డీఎస్సీ పరీక్ష ఎటూ నిర్వహిం చాలి కాబట్టి, ఒకేసారి డీఎస్సీ బదులుగా టెట్ కమ్ టి ఆర్ టి నిర్వహిస్తే, పరీక్ష నిర్వహణకు, ప్రభుత్వానికి ఇబ్బంది అంటూ పెద్దగా ఉండదు. అంతేకాక టెట్ క్వాలిఫై కాలేక, నిరాశ, నిస్పృహలలో కూరుకు పోయి న 1,81,405మంది జీవితాల లో వెలుగు నింపిన వారవుతా రని, మంత్రి లోకేష్ తీసుకునే నిర్ణయంపైనే, తమ జీవితాలు ఆధారపడి ఉన్నాయని,మంత్రి లోకేష్ చేయబోయే ప్రకటనపై, ఎంతో ఆశగా నిరీక్షిస్తున్నారు.

**ఆశలన్నీ మంత్రి లోకేష్ పైనే...:** టెట్ క్వాలిఫై అయినా.., కాక పోయినా డీఎస్సీ రాసేందుకు అవకాశం ఇచ్చేలా, లేదా టెట్ కమ్ టి ఆర్ టి పరీక్ష నిర్వహిం చేలా, మంత్రి నారా లోకేష్ నిర్ణ యం తీసుకుంటారని, వయో పరిమితి అయిపోతున్న తరు ణంలో,తమ జీవితాలలో వెలు గులు నింపుతారని,వేల మంది నిరుద్యోగ ఉపాధ్యాయ ఉద్యో గార్దులు, లోకేష్ చేయబోయే ప్రకటనపైనే, తమ భవిష్యత్తు ఆధారపడి ఉందంటూ, ఆశగా ఎదురు చూస్తున్నారు. ఖచ్చి తంగా మంత్రి లోకేష్ తమ గో డు వింటారని, తమకు న్యా యం చేస్తారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.

**ప్రభుత్వం ఆచి.., తూచి.., అడుగులు వేయాల్సిందే..!**

ఒకే జిల్లా ఒకే డీఎస్సీ, నిర్వ హించాలని, ఎన్నో ఏళ్లుగా డీఎస్సీ నిర్వహించని కారణం గా,వయోపరిమితి పెంచాలని, తదితర డిమాండ్లు ఇప్పటికే ప్రభుత్వం ముందున్నాయి. దీ నికి తోడు టెట్ ఫలితాలలో స గం మంది మాత్రమే అర్హత సా ధించడం కూడా,మరో సమస్య గా మారింది. టెట్ కమ్ టిఆర్టి నిర్వహిస్తే, టెట్ లో క్వాలిఫై కా ని వారికి అవకాశం ఇవ్వడమే కాకుండా,టెట్ లో తక్కువ మా ర్కులు వచ్చిన వాళ్లు, వాటిని పెంచుకునే అవకాశం కూడా ఉంది.కాబట్టి టెట్ కమ్ టిఆర్టి నిర్వహిస్తేనే, ప్రభుత్వానికి మం చి పేరు వచ్చే అవకాశం ఉంద ని విశ్లేషకులు భావిస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా డీఎస్సీ నోటిఫి కేషన్ లేక పోవడంతో, అటు వయో పరిమితి పెంపు పై కూ డా, పునరాలోచించాల్సిన అవ సరం ప్రభుత్వానికి ఎంతైనా ఉంది. ఈ సమయంలో ప్రభు త్వం ఆచి..,తూచి.., నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

# పోషకాహారంతో తల్లి,బిడ్డకు సంపూర్ణఆరోగ్యం

## 25 మంది గర్భవతులకు వైద్యపరీక్షలు.

**గుడ్లూరు, పెన్ పవర్, నవంబరు 09:**

సమతుల్య, పోషకాలు అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం వలన తల్లి, బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం అందుతుందని స్థానిక మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ.మారుతీరావు అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు జాతీయ ఆరోగ్య కార్యక్రమం అయిన ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ ను మెడికల్ ఆఫీసర్ మారుతీరావు ఆధ్వర్యంలో శనివారం జరిగినది. ఈ సంధర్భంగా డాక్టర్ మారుతీరావు గర్భవతులకు వైద్య పరీక్షల నిర్వహించారు. మొత్తం 25 మంది గర్భవతులకు వైద్యాధికారి వారికి అవసరమైన వివిధ రకాల పరీక్షలు చేసి, అవసరమైన వారికి మందులను అందజేశారు. గర్భవతులకు అవసరమైన పరీక్షలు జరిపి రక్తంలో హెచ్.బీ శాతం తక్కువ ఉన్న వారిని ఇద్దరినీ గుర్తించి, వారికి ఐరన్ సుక్రోజ్ ఇంజెక్షన్ లు ఇవ్వడం జరిగినదని డాక్టర్ తెలిపారు. అనంతరం వారిని సమావేశ మందిరంలో సమావేశపరచి వారికి ఆరోగ్య విద్యను, వైద్య సలహాలను బోధించడం జరిగినదన్నారు. గర్భకాలంలో పోషకాహార విలువలు ఎక్కువగా ఉన్న ఆహారం తీసుకోవడం జరగాలని తద్వారా తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని, ఆసుపత్రులలో మాత్రమే కాన్పులు జరగాలని, ఇంటి దగ్గర కాన్పులు జరగకూడదు అని, ఇంటి వద్ద కాన్పులు ప్రమాదకరమని, గర్భవతులకు కాన్పుకోసం 108 వాహనం ఉచితంగా ఉపయోగించు కోవాలని, ఇందుకు వైద్య సిబ్బంది మీకు అన్ని





వేళలా అండగా ఉంటారని వారికి ఆరోగ్య విద్యను చెప్పడం జరిగినదన్నారు. ఈ కార్యక్రమంలో సీ.హెచ్.ఓ భాస్కరరావు, ఏ.ఎన్.ఎంలు, ఎం.ఎల్.హెచ్.పీలు, సూపర్వైజర్లు మరియు ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పొదిలిలో చురుగ్గా ఓటు హక్కు నమోదు కార్యక్రమం



**పొదిలి, పెన్ పవర్ నవంబర్ 9**

భారత ప్రభుత్వం చేపట్టిన ఓటు హక్కు నమోదు కార్యక్రమం పొదిలి చురుగ్గా సాగుతోంది అధికారులు అర్హులైన వారిని ఓటు హక్కు కల్పించే విధంగా కృషి చేస్తున్నారు అదేవిధంగా మండల స్థాయి తెలుగుదేశం నాయకు లు కూడా అర్హత గల వారిని ఓటు హక్కు కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తున్నారు కాగా ఓటు హక్కు నమోదు కార్యక్రమం జరుగుతున్న వివిధ ప్రాంతాలను శనివారం నాడు మండల తెలుగుదేశం నాయకులు, మాజీ పొదిలి పంచాయతీ సర్పంచ్, కాటూరి వెంకటనారాయణ ప్రతాప్, మండల దేశం పార్టీ మైనార్టీ నాయకులు మహమ్మద్ గౌస్ భాష పర్యటించి ఓటు హక్కు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబుకు ముక్కంటి ప్రసాదాలు అందజేసిన చెంచయ్య నాయుడు



**శ్రీ కాళహస్తి, పెన్ పవర్,నవంబర్ 09**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని శ్రీకాళహస్తి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు విజయవాడలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందజేశారు.అయితే ఈ సమయంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు ముఖ్యమంత్రిని కలవడం, త్వరలో దేవస్థానం ట్రస్ట్ బోర్డు ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నందున హాట్ టాపిక్ గా మారింది. అంటే కాబోయే ముక్కంటి పాలకమండలి చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడే అన్న మాట.

# సెల్ పాయింట్ యూనియన్ కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు కార్యదర్శి కొమ్మలంపాటి మాలాద్రి

**సిఐటియు మండల అధ్యక్షుడు షేక్ మస్తాన్**







**పెన్ పవర్ పామూరు నవంబర్ 9**

సెల్ పాయింట్ యూనియన్ కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి కొమ్మలంపాటి మాలాద్రి. సిఐటియు మండల అధ్యక్షుడు షేక్ మస్తాన్ పాల్గొన్న. పట్టణంలోని సిపిఎం కార్యాలయం వద్ద శనివారం సెల్ పాయింట్ యూనియన్ సభ్యత్వ నమోదుపై కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సెల్ పాయింట్ యూనియన్ మండల అధ్యక్షుడు కే ప్రసాద్ , కార్యదర్శి మహేష్ మాట్లాడుతూ సెల్ పాయింట్ యూనియన్ లో ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడారు . అనంతరం హోల్సేల్ వ్యాపారస్తులకు రిటైల్ వ్యాపారస్తులకు నియమ నిబంధనలో తెలియచేసి నియమ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాము, విజయ్, ప్రశాంత్, మహేష్, షబ్బీర్, ఏల్చూరి పవన్, వరప్రసాద్, నాగూర్, నరేష్, చైతన్య, ప్రకాష్, మోహన్, సాయి, ఇస్మాయిల్ సెల్ పాయింట్ షాప్ నెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పాతాళ నాగేశ్వర స్వామిని దర్శించుకున్న ఎకెవికె కళాశాల విద్యార్థులు









**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 9**

గిద్దలూరు పట్టణంలో దక్షిణ భాగంలో స్వర్ణబాహు నది తీరంలో వెలసిన చారితాత్మక పుణ్యక్షేత్రం అయిన పాతాళ నాగేశ్వర స్వామిని దేవస్థానాన్ని (కోటి సోమవారం) శనివారం నాడు ఒంగోలుకు చెందిన ఏకెవికె కళాశాల విద్యార్థులు దర్శించుకున్నారు. విహారయాత్రలో భాగంగా ఉదయం గిద్దలూరు చేరుకుని దేవాలయంలో పాతాళ బిలం లో ని పరం శివుడు పాతాళ నాగేశ్వరుని ,, పార్వతి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు దుర్భాక అనిల్ శాస్త్రి విద్యార్థులకు ఆలయ విశిష్టత పౌరాణిక, చారిత్రక విశేషాలను, భారత సంస్కృతి సంప్రదాయాలు, ఆధ్యాత్మిక గొప్పదనాన్ని వివరించారు. కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణ అధికారి చిక్కుడు శ్రీనివాసులు, సమరసతా సేవా ఫౌండేషన్ జిల్లా కన్వీనర్ ఎస్.వి.కృష్ణారావు, కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి, కళాశాల సిబ్బంది రవీంద్రారెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

# రజక వృత్తిదారులకు సామాజిక రక్షణ చట్టం కల్పించాలి

## గిద్దలూరు పట్టణ రజక వృత్తిదారుల సంఘం డిమాండ్

**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 9**

భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాల పూర్తవుతున్న నేటికీ సామాజిక సేవయే వృత్తిగా నిర్వహిస్తున్న రజక వృతిదారుల పై ప్రతినిత్యము రాష్ట్రములోఏదో ఒక జిల్లాలో ఏదో ఒక ప్రాంతంలో దౌర్జన్య దాడులు ,అత్యాచార హత్యలు ,అక్రమ కేసులు ,భూ సమస్యలకు గురవుతున్నారని ప్రకాశం జిల్లా రజక వృత్తిదారుల సంఘం కార్యదర్శి రాయల మాలకొండయ్య అన్నారు. శనివారం గిద్దలూరు ప్రజా సంఘాల కార్యాలయంలో దొడ్డి పుష్ప అధ్యక్షతన ప్రథమ సమావేశం సందర్భంగా మాలకొండయ్య మాట్లాడుతూ గ్రామాల్లో పనులు లేక పట్టణ ప్రాంతాలకు వలసలు వెళ్ళిన క్రమంలో అక్కడ ఇంటి పని వారుగా, వాచ్మెన్ గా ,ఇస్త్రిరి దారులుగా, రకరకాలుగా సేవ లందిస్తున్న రజక వృత్తుదారులకి ఆర్థికంగా ప్రభుత్వపరంగా ఏమి ఆదుకోవడం లేదని, ఇప్పుడైనా కూటమి ప్రభుత్వం వెంటనే రజకు వృత్తిదారులకి న్యాయం చేయాలని ఆయన కోరారు. రజకులకి సామాజిక రక్షణ చట్టం ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లో రజకులకు సంబంధించిన అన్ని దోబీ పోస్టులు రజక వృత్తిపరమైన కాంట్రాక్టులు రజకులకే చెందే విధంగా కృషి చేయాలన్నారు ,రజక సంక్షేమం అభివృద్ధి కార్పొరేషన్ ద్వారా రజక విద్యార్థులకు ఆశ్రమ పాఠశాలలు , 50 సంవత్సరాలు నిండిన వారికి పింఛన్లు, జీవిత బీమా సౌకర్యాలు కల్పించాలని, అవసరమైన బడ్జెట్



చట్టసభల ద్వారా పొందే విధంగా అమలు చేయాలని, ఇల్లు ,ఇళ్ల స్థలాలు ,సంక్షేమ పథకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు, వాషింగ్ మిషన్లు సబ్సిడీతో ఇవ్వాలని, గుర్తింపు కార్డులు, యూనిఫాం ఇవ్వాలని, ఇస్త్రీదారులకు 200 యూనిట్లు ఉచిత కరెంటు సౌకర్యం కల్పించాలని తదితర డిమాండ్స్ వెంటనే అమలు చేయాలని కోరారు. అనంతరం పట్టణ కమిటీ ని ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. కన్వీనర్ గా దొడ్డి పుష్ప, కో కన్వీనర్ గా సిరివెళ్ల కుమారి, వీరగళ్ల రమణమ్మ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తిదారుల సంఘం నాయకులు దద్దనాలశ్రీను, స్వర్ణ చిన్నక్క, ఎం రంగ లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ బీజేపీ ఆఫీస్‌లో క్రియా శీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం



**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 9**

గిద్దలూరు పట్టణ బీజేపీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యం లో క్రియా శీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం ప్రారంభించారు . ఈ కార్య క్రమం లో ముఖ్య అతిథి లు గా జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు,జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జె వి నారాయణ నంద్యాల జిల్లా నంద్యాల పట్టణ జనరల్ సెక్రటరీ చల్లా మధు పాల్గొన్నారు. భవ నాసి వెంకటరామాంజనేయులు మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగాఅయిన సభ్యత్వ నమోదు ప్రారంభం కార్యక్రమం విజయ వంతం చేయడం లో ప్రతి భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు ప్రధాని నరేంద్రమోదీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు, సభ్యత్వ నమోదు ఓ గిద్దలూరు కీలకంగా ఉండేలా కృషి చేయాలని కోరారు ఈ కార్య క్రమం లో జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ,జిల్లా ఒ బి సి ప్రధాన కార్యదర్శి బాదుల్ల, ఒ బి సి కార్య వర్గ సభ్యులు వీర చక్రము,సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్,పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు,జనరల్ సెక్రటరీ మునగ నూరి రామకృష్ణ,సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్,సీనియర్ నాయకులు చంద్ర మోహన్ పాల్గొన్నారు.

# వైసీపీ ఇంచార్జ్ దద్దాల నేతృత్వంలో ఘనంగా చెవిరెడ్డి జన్మదిన వేడుకలు



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, నవంబర్ 9**

వైసీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ నేతృత్వంలో శనివారం స్థానిక వైకాపా కార్యాలయంలో ఒంగోలు పార్లమెంట్ ఇంచార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని భారీ కేక్ ను కట్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, జడ్పీటీసీ మడతల కస్తూరి రెడ్డి, వైస్ చైర్మన్ మాణిక్యాల రావు, పిసిపల్లి మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి, సియస్ పురం మండల కన్వీనర్ భువనగిరి వెంకటయ్య, పెద్దిరెడ్డి ఓకే రెడ్డి, కౌన్సిలర్లు దాసరి మురళి, దేవరాజు, వైకాపా నాయకులు కటికల వెంకటరత్నం, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, పల్నాటి భాస్కర్ రెడ్డి, దద్దాల రాములు, వెంకటస్వామి రెడ్డి, బైరెడ్డి తిరుపతిరెడ్డి, కొండారెడ్డి,ముల్లంగి శ్రీహరి రెడ్డి, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, ఆవుల భాస్కర్ రెడ్డి, మూలే రాజశేఖర్ రెడ్డి,వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి, తమ్మినేని ఉమా శంకర్ రెడ్డి, మహిళ నాయకులు నాగమణి, భారతి, షకీలా బేగం, సుష్మత తదితరులు పాల్గొన్నారు.

# మా కుటుంభాలను ఆదుకోండి

## *ఎమ్మెల్యే తాటిపర్తిని కలిసిన 60 కుటుంభాలు*



**ఆర్ సి ఇన్ చార్జ్ యర్రగొండపాలెం పెన్ పవర్ నవంబర్ 9**

తాము గత 18 సంవత్సరాల నుండి ప్రభుత్వ వైద్యశాల ప్రహరి గోడ వద్ద చిన్నచిన్న బంకులు ఏర్పాటుచేసుకుని జీవిస్తున్నామని,వైద్యశాల అధికారులు తక్షణమే ఖాళి చేయాలంటు నోటిసులు జారిచేసారని మా కుటుంభాలను ఆదుకోవాలని శనివారం 60 కుటుంభాలు ఎమ్మెల్యే తాటిపర్తిని కలిసి వేడుకున్నారు. తామంత నిరుపేదలమని అద్దేలు చెల్లించలేక రోడ్డుప్రక్కన చిన్నబంకులను పెట్టుకుని రేకుల షెడ్డులు వేసుకుని,వివిధ రకాల వృత్తులను నిర్వహించుకుని బ్రతుకీడుస్తున్నామని వాపోయారు. ప్రహరిగోడ నిర్మాణం పేరుతొ తామందరినీ ఖాళి చేసి వెళ్ళిపోమంటే తమ కుటుంభాలకు ఆదరణ లేక పస్తులు ఉండాల్సి వస్తుందని వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ సంభందిత అధికారులతో తాను మాట్లాడుతానని ఆసుపత్రి అభివృద్ధి కోసం చేపట్టిన నిర్మాణాన్ని అడ్డుకోవద్దని కార్మికులైన తమందరికి ప్రత్యామ్నాయ మార్గంలో ఉపాధి చేసుకునేందుకు సహకరిస్తానని హామి ఇచ్చారు.

# పొదిలిలో ఓటు హక్కు నమోదును పరిశీలించిన డాక్టర్ ఇమాంస

**పొదిలి, పెన్ పవర్ నవంబర్ 9**

భారత ప్రభుత్వం చేపట్టిన ఓటు హక్కు నమోదు కార్యక్రమం పొదిలిలో చురుగ్గా జరుగుతోంది శనివారం నాడు ఓటు హక్కు నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్న స్థానిక మండల పరిషత్ కార్యాలయం మీటింగ్ హాలును మండల తెలుగుదేశం నాయకులు, మాజీ ఎంపీటీసీ డాక్టర్ సయ్యద్ ఇమామ్ సా పరిశీలించారు అలాగే అక్కడ జరుగుతున్న ఓటు హక్కు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించిన డాక్టర్ ఇమాంస సంతృప్తి వ్యక్తం చేశారు అర్హులైన వారందరినీ ఓటు హక్కు కల్పించే విధంగా అధికారులు కృషి చేయాలని డాక్టర్ ఇమాంస కోరారు ఆయన వెంట తెలుగుదేశం నాయకులు షేక్ మస్తాన్ తదితరులు కూడా ఉన్నారు.



# రాష్ట్రంలో ఆడబిడ్డలకు రక్షణ కరువైంది

**బాధిత చిన్నారికి అండగా వైసిపి నేతలు**

**బాధితుల పక్షాన పోరాడుతాం కాంగ్రెస్ ఐద్వా ప్రజాసంఘాల నేతలు**

**కూటమి ప్రభుత్వం నేరస్తులను శిక్షించాలి**

**దళిత బిడ్డలంటే చులకనా**









**ఒంగోలు పెన్ పవర్ నవంబర్ 9**

గత మూడు రోజుల క్రితం కారుమంచిలో 9 ఏళ్ల బాలికపై చదువు చెప్పాల్సిన గురువే అత్యాచారానికి పాల్పడ్డారు.తెలిసి తెలియని బాధిత చిన్నారి తల్లిదండ్రులకు చెప్పడంతో ఎంతో ఆవేదన చెందారు. రోజువారి కూలి పని చేసుకునే ఆ కుటుంబంలో ఏమి చెయాలో తెలియక,ఎవరికి చెప్పుకోవాలో అర్థంకాక, కన్నీరు మున్నీరుగా విలపిస్తూ, అత్యవసర వైద్య నిమిత్తం ఒంగోలు రిమ్స్ కు తీసుకొచ్చారు.వైద్యశాలలో డాక్టర్లు పరీక్షలు చేసి గత మూడు రోజులుగా కాలయాపన చేస్తున్న డాక్టర్లు తమ బిడ్డను ఏం చేస్తున్నారో అర్థంకాక చిన్నారీ తల్లిదండ్రులు హాస్పిటల్ ఎదుట కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న సంఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది.బాదిత చిన్నారి కుటుంబానికి అండగా ఉండేందుకు ఆ చిన్నారిని పరామర్శించేందుకు శనివారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు దా ఆదిమూలపుసురేష్,డా మాదాసి వెంకయ్య, డా వరికూటి అశోక్ బాబు,రిమ్స్ వైద్యశాలకు రావడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు.బాధిత కుటుంబానికి అండగా ఉండి వారికి మెరుగైన వైద్యం అందించడం కోసం వారిని పరామర్శించేందుకు వచ్చిన తమను అడ్డుకోవడం దుర్మార్గపు చర్యని పోలీసు వ్యవస్థను కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని వారు మండిపడ్డారు.దళిత ఆడబిడ్డపై అత్యాచారం జరిగితే దళిత హోంమంత్రి ఇప్పటికీ ఈఘటనపై మాట్లాడకపోవడం ఆశ్చర్యంగా ఉందని వైసిపి నేతలు అన్నారు. బాధిత చిన్నారిని పరామర్శించేందుకు లోనికి వెళ్లేందుకు ప్రయత్నించిన వైసిపి నేతలను ప్రజాసంఘాల నేతలను పోలీసులు అడ్డుకున్నారు వీరి మధ్య కొంత వాగ్వాదం జరిగింది.ఏది ఏమైనా బాదిత చిన్నారి కుటుంబానికి,చిన్నారికి అండగా ఉంటామని వైసిపి నేతలు కంకణం కట్టుకున్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి త్వరలోనే ఒంగోలు వస్తారని బాదిత కుటుంబానికి అండగా ఉంటారని వారు తెలిపారు ఈ సందర్భంగా మాజి సహకార కేంద్ర బ్యాంక్ జిల్లా చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య మాట్లాడుతూ చిన్నారి బాదిత తల్లిదండ్రులను ఓ లేడీ కానిస్టేబుల్ భయపెడుతూ మాట్లాడుతుందని పెద్దవాళ్లతో ఎందుకు పెట్టుకుంటున్నారు. అన్న వీడియో తమ దగ్గర ఉందంటూ అత్యాచారానికి పాల్పడిన టీచర్ పై కానిస్టేబుల్ పై చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారని ఆయన అన్నారు.దళితులంటే చులకనగా చూస్తున్నారని ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడానికి కారణం ఏమిటని,పేషెంట్ ని చూడడానికి వస్తున్న తమను ఎందుకు అడ్డుకుంటున్నారని, ఆయన ప్రశ్నించారు ఎవరి బిడ్డలైన ఒకటేనని అలాంటి వారిని క్షమిస్తే మరొకసారి ఇలాంటి తప్పులు పునరావృతం అవుతాయని వెంటనే అత్యాచారానికి పాల్పడిన టీచర్ పై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. సమాజంలో ఇలాంటి చీడ పురుగుల్ని శిక్షించాలన్నారు.సోషల్ మీడియాలో ప్రశ్నించిన వారిపై సెకండ్స్ లో యాక్షన్ తీసుకునే పోలీసులు ఇలాంటి ఘటన జరిగినప్పుడు నేరస్తులను ఎందుకు శిక్షించడం లేదంటూ డాక్టర్ వెంకయ్య ప్రశ్నించారు మెడికల్ ఎగ్జామినేషన్లో తల్లి ఎదుట ఆ చిన్నారిని పరిశీలించి పరీక్ష చేశారని ఆ పరీక్షలో బాధిత చిన్నారిపై అత్యాచారం జరిగిందన్న వాస్తవం వెలుగులోకి వచ్చినా పోలీసులు నేరస్తులను దాచేందుకు కుట్ర పన్నుతున్నారని కూటమి ప్రభుత్వం పూర్తిగా మహిళలను ఆదుకోవడంలో విఫలమయ్యారని ఆయన మండిపడ్డారు.మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ అభం శుభం తెలియని చిన్నారిపై వేధింపులకు గురిచేసిన టీచర్ ను వెంటనే అరెస్టు చేసి మరోసారి ఇలాంటి ఘటనలు ప్రబలకుండ చట్టపైన చర్యలు తీసుకోవాలని ఆయన మండిపడ్డారు.భాదిత చిన్నారి కన్నీరు మున్నీరు అవుతూ డాక్టర్లు పరీక్షలు చేసి నిర్ధారణ చేశారని ఇంతకన్నా సాక్ష్యం ఏముంటుందని వెంటనే ఫోక్సు చట్టం కింద అరెస్ట్ చేసి ఆరు నెలలు శిక్ష విధించాలన్న చట్టం ఉన్నా కూడా ఎఫ్ఐఆర్ ఎందుకు కట్టలేదని పోలీసులను ప్రశ్నించారు.గత మూడు రోజులుగా బాధితులను ఎందుకు నిర్బంధించారని వారిని పరామర్శించేందుకు వెళుతున్న తమను అడ్డుకునే హక్కు మీకు ఎవరు ఇచ్చారని,రాజ్యాంగబద్ధంగా ఆపదలో ఉన్న వారిని ఆదుకొని పరామర్శించే హక్కు తమకు ఉందని ఆయన ఆవేదన చెందారు.డీఈఓ కి కంప్లైంట్ చేస్తే ఎఫ్ ఐ ఆర్ లేకుండా తాము ఆ టీచర్ పై చర్యలు తీసుకునేందుకు వీలు లేదని అన్నారన్నారు.డాక్టర్ వరికూటి అశోక్ బాబు మాట్లాడుతూ చిన్నారి ఆడబిడ్డని రక్షించండి మహాప్రభో అంటూ చిన్నారి తల్లిదండ్రులు లబోదిబో మంటున్న పోలీసులు కనీసం బాధ్యత లేకుండా బాధితులకు అండగా ఉండకుండా, నేరస్తులను వెనకేసుకుని మాట్లాడటం రాజ్యాంగానికి విరుద్ధమని ఆయన అన్నారు. చిన్నారి తల్లి స్పష్టంగా మహిళా కానిస్టేబుల్ తమను భయపెడుతున్నారంటూ మాట్లాడిన రికార్డు కూడా తమ దగ్గర ఉందని వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి నేరస్తులను శిక్షించాలని డిమాండ్ చేశారు.ఒక పేద దళిత బిడ్డకు ఇంత అన్యాయం జరుగుతున్నా కూటమి ప్రభుత్వ నేతలు పట్టించుకోకుండా కల్లబొల్లి మాటలతో ఉన్నారని కనీసం మహిళా మంత్రి కూడా ఇంతవరకు ఈ ఘటనపై స్పందించకపోవడం దురదృష్టకరమని,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి ఆంధ్ర రాష్ట్రంలో విలువ ఇవ్వకుండా కూటమి ప్రభుత్వం నిర్వీర్యంచేశారని ఆయన మండిపడ్డారు.ఐద్వా అధ్యక్షురాలు కంకణాల రమాదేవి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆడబిడ్డలపై అత్యాచారాలు జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి చలనం లేదని,ఎన్నికల హామీలలో మహిళల మీద చెయ్యి వేస్తే అదే ఆఖరి రోజు అన్న మాట మరచిపోయి మహిళలపై అత్యాచారాలు జరుగుతున్న చూస్తూ,కూటమి ప్రభుత్వం ఉందని మండిపడ్డారు.దళిత హోంమంత్రి అయి ఉండి కూడా పేద దళిత మహిళపై అత్యాచారం జరిగి మూడు రోజులు గడుస్తున్నా హోంమంత్రి ఇప్పటికీ నోరు మెదపలేదని నేరస్తులను రక్షించే పనుల్లో పోలీసు వ్యవస్థ ఉందని చట్టం ఎటు పోతుందో అర్థం కావట్లేదని ఆమె ఆవేదన చెందారు ఒకపక్క ఫ్రెండ్లీ పోలీస్ అంటూనే బాధితులకు న్యాయం చేసే విషయంలో పోలీసులు వెనక తగ్గుతున్నారని,కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతే మహిళలపై ఆడబిడ్డలపై అత్యాచారాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఆమె అన్నారు.ఆడబిడ్డలు స్కూలుకు పోయి ఇంటికి వచ్చేంతవరకు తల్లిదండ్రులకు స్వేచ్ఛ లేదని ఆమె అన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ చిన్నారిపై నేరం చేసిన వ్యక్తి ఎవరు అని తేలిన కూడా పోలీసులు అరెస్టు చేయకపోవడం ఆశ్చర్యంగా ఉందని మూడు రోజులు గడుస్తున్న పోలీసుల్లో ఎలాంటి స్పందన లేదని ఆయన అన్నారు ఎవరో తెలియని వ్యక్తి సోషల్ మీడియాలో పోస్టు పెడితే ఆగమేఘాల మీద అరెస్టు చేసే పోలీసులు ఇలాంటి ఘటనలపై ఎందుకు స్పందించడం లేదంటూ పోలీసులు పై మండిపడ్డారు.100 రోజుల ప్రభుత్వంలో మంచి ప్రభుత్వమని స్టిక్కర్లు వేసుకునే కూటమి ప్రభుత్వ నేతలు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆడబిడ్డలకు రక్షణ కలిగించే విషయంలో అలసత్వం వహిస్తే ఉద్యమిస్తామని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ సైదా మాట్లాడుతూ అత్యాచారానికి గురైన చిన్నారిని పరామర్శించేందుకు వెళ్తుంటే అడ్డుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థను నీరు గార్చ చడమేనన్నారు.దళిత బిడ్డపై అత్యాచారం జరిగిన న్యాయం చేయకపోగా మేనమేషాలు లెక్కిస్తున్న ప్రభుత్వానికి పోలీసులు వత్తాసు పలకటం బాధగా ఉందని కూలి చేసుకునే ఆ పేద కుటుంబానికి అండగా ఉంటామని,త్వరలో తమ నాయకురాలు షర్మిల పరామర్శిస్తుందని అన్నారు. కనీసం ఇప్పటికి కూడా డీఈఓ ఆ పాఠశాలకు వెళ్లి జరిగిన ఘటనపై ఎంక్వయిరీ చేయకుండా టీచర్ పై కేసు నమోదు చేయకుండా కాలయాపన చేస్తుండటం మంచి పద్ధతి కాదని అన్నారు. మహిళా హోంమంత్రి మాటలకే పరిమితమైందని జిల్లాలో ఉన్న మంత్రులు ఎమ్మెల్యేలు కలెక్టర్ ఎస్పీ హోం మంత్రి మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు,విద్యాశాఖ మంత్రి లోకేష్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇప్పటివరకు ఈ ఘటనపై స్పందించలేదని ఎన్డీఏ కూటమి నేతలు దళిత చిన్నారికి అండగా ఉండి దోషులను అరెస్టు చేయాలని లేదంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలు ఉద్యమిస్తారని హెచ్చరించారు. దాడి జరిగిందని తెలిసిన పోలీసులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటం అన్యాయమన్నారు. విద్యాశాఖ అధికారి నేతృత్వంలో పాఠశాలలో కమిటీ వేసి నేరస్తుడిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అతన్ని సస్పెండ్ చేయాలని డీఈఓకి వినతి పత్రం ఇచ్చామన్నారు.రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ అధ్యక్షులు చిలక అనిల్ మాట్లాడుతూ కుల మతాలు ప్రభుత్వాలు ప్రతిపక్షాలకు అతీతంగా మానవీయ కోణంలో ఆలోచించి బాదిత చిన్నారి పట్ల ప్రతి ఒక్కరూ న్యాయం చేయాలన్నారు.రాష్ట్రంలో దళిత ఆడబిడ్డలపై ఎక్కువగా అత్యాచారాలు జరుగుతున్నాయని ప్రభుత్వం మారిన దళిత బిడ్డలకు రక్షణ లేకుండా పోయిందని ఆయన అన్నారు.త్వరలో పిసిసి అధ్యక్షురాలు షర్మిల ఒంగోలు వచ్చి బాధిత బిడ్డను పరామర్శించి అండగా ఉంటుందని కూటమి ప్రభుత్వం నేతలు చిన్నారి బిడ్డకు అండగా ఉండాలని లేదంటే ఉద్యమిస్తామని ఆయన మండిపడ్డారు

దళిత హక్కుల వేదిక అధ్యక్షులు నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ ఐదేళ్లకోసారి ప్రభుత్వాలు మారిన దళిత ఆడబిడ్డలపై రక్షణ కరువైందని పోలీసులు ఎవరు అధికారంలో ఉంటే వారికి వత్తాసు పలుకుతూ దళిత ఆడబిడ్డల పక్షాన నిలవకుండా నేరస్థులకు రక్షణ కల్పించడం నీతిమాలిన చర్యని ఆయన మండిపడ్డారు.దళిత చిన్నారిపై అత్యాచారం జరిగి మూడు రోజులు గడుస్తున్న అత్యాచారం చేసిన వ్యక్తి ఎవరో తెలిసినా కూడా పోలీసులు ప్రభుత్వ పెద్దలు ఎమ్మెల్యేలు ఎంపీలు నేరస్థుడిని శిక్షించకపోవడం బాధాకరమని ఇప్పటివరకు ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయకపోవడం దళిత జాతిని అవమానించటమేనని ఆయన మండి పడ్డారు. ఆడబిడ్డలపై అత్యాచారం చేసిన వ్యక్తిని ఫోక్సో చట్టం కింద వెంటనే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఒంగోలు డీఎస్పీ మాట్లాడుతూ కారుమంచిలో చిన్నారిపై అత్యాచారం జరిగిందని ఏడో తేదీ సాయంత్రం ఒంగోలు ప్రభుత్వ వైద్యశాలకు చికిత్స నిమిత్తం వచ్చారని,తల్లి సమక్షంలోనే చిన్నారిని మహిళా పోలీస్ ఆఫీసర్ మహిళా డాక్టర్ పరిశీలించారని, అత్యాచారం చేశాడన్న టీచర్ ను శిక్షించేందుకు తగిన పూర్తి ఆధారాలు లభించలేదని ఆయన అన్నారు.చిన్నారి తల్లిదండ్రులను స్టేట్మెంట్ ఇవ్వమని అడగగా తమ వారు ఊర్లో ఉన్నారని వారితో మాట్లాడి చెప్తామని రెండు రోజులుగా చెప్తున్నారని ఆయన తెలిపారు.మొదట ఇచ్చిన స్టేట్మెంట్ ఆధారంగానే ఎంక్వయిరీ చేస్తున్నామని అన్నారు పాఠశాల సిబ్బందిని ఎస్ఐ సమక్షంలో ఎంక్వయిరీ చేసామన్నారు.సమగ్ర విచారణ జరిపించి ఈ కేసులో ఎంతటి వారు ఉన్నా చట్టపరమైన చర్యలు తీసుకొని భావిత చిన్నారికి,ఆ కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని ఆయన అన్నారు.

# బాలికపై అత్యాచారం చేసిన దోషులను వెంటనే శిక్షించాలి

## జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా



**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం నవంబర్ 9:**

టంగుటూరు మండలం కారుమంచి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న 10 సంవత్సరాల పేద వ్యవసాయ కూలీ ల బిడ్డ దళిత బాలికపై గత మూడు రోజుల క్రితం మధ్యాహ్న భోజన సమయంలో క్లాస్ రూమ్ లోనే అత్యాచారం చేసిన ఉపాధ్యాయుని వెంటనే అరెస్టు చేయాలని అతని విధుల నుంచి శాశ్వతంగా తప్పించాలని ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా డిమాండ్ చేశారు. శనివారం ఒంగోలు రిమ్స్ ఆస్పత్రిలో వైద్య పరిశ్రమలకు వచ్చిన బాలిక తల్లిదండ్రులు, బంధువుల తో మాట్లాడి అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ ఉన్నారు. అభం శుభం తెలియని చిన్నారి పసిబిడ్డను పైశాచికంగా రక్తం శ్రావ%ళి% వచ్చే విధంగా బలాత్కరించడం దుర్మార్గమైన చర్య అని ఆయన మండిపడ్డారు. బాలికను పరామర్శించడానికి కూడా పోలీసులు అనుమతించక పోవడం సమంజసం కాదని ఇది వ్యక్తి స్వేచ్ఛని హరించడమే నని ఘటన జరిగి మూడు రోజులైనా కేసు నమోదు చే చేయక పోవడం పోలీసుల అలసత్వానికి, రాజకీయ జోక్యానికి నిదర్శనమని సైదా అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ చిలక అనిల్ కుమార్ మాట్లాడుతూ దళిత బాలిక మీద అత్యాచారం చేస్తే పోలీసులు విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం తగదని ఆ కుటుంబానికి న్యాయం జరగకపోతే పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున మాట్లాడుతూ దోషులను వెంటనే శిక్షించాలని లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని నిర్వహిస్తామని బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వద్దండి తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మనం ప్రసన్న రాజు, మాజీ అధికార ప్రతినిధి బొడ్డు సతీష్ లు మాట్లాడుతూ అన్యం, పుణ్యం ఎరగని చిన్నారి బాలికపై విద్యాబుద్ధులు నేర్పవలసిన ఉపాధ్యాయుడే ఇలాంటి దుచ్చెరిలకు పాల్పడటం హేయమైన చర్యని వారు అన్నారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బృందం జిల్లా విద్యాశాఖ అధికారి కిరణ్ కుమార్ ను ఆయన కార్యాలయంలో కలిసి ఈ ఘటనకు బాధ్యులైన ఉపాధ్యాయుడు పై కఠిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రం సమర్పించారు. వెంటనే ఈ ఘటనకు బాధ్యులపై చర్యలు తీసుకొని పక్షంలో జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పయనం మధు, సతీష్, ప్రసాద్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



# యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్‌కి శుభాకాంక్షలు

**టిడిపి పట్టణ కార్యదర్శి ముచ్చు శ్రీనివాసరావు**



**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 9:**

యాదవ కార్పొరేషన్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ చైర్మన్ గా నియమితులైన గోల్ల నరసింహ యాదవ్ కి కందుకూరు టిడిపి పట్టణ కార్యదర్శి ముచ్చు శ్రీనివాసుల యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి పార్టీలో క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా, సేవకుడిగా, సైనికుడిగా తను చేసిన సేవలను గుర్తించి అధిష్టానం అంత గొప్ప బాధ్యతను నరసింహా యాదవ్ కి ఇవ్వడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్లోని యాదవుల అభివృద్ధి, సంక్షేమం కోసం సీఎం చంద్రబాబు నాయకత్వంలో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నదన్నారు. చైర్మన్ గా ఎన్నికైన నరసింహా యాదవ్ రాష్ట్రంలోని యాదవుల సంక్షేమ కోసం కృషి చేయాలని కోరుతున్నట్టు ముచ్చు తెలిపారు. నరసింహా యాదవ్ ని చైర్మన్ గా ఎన్నిక చేయడం సంతోషకరమని ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడుకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఏపీ సీడ్స్ మాజీ డైరెక్టర్ దందోలు భక్తవత్సల రెడ్డికి బొజ్జల బృందమ్మ నివాళి



**శ్రీకాళహస్తి – పెన్ పవర్,నవంబర్ 09**

అనారోగ్యంతో మృతి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఏపీ సీడ్స్ మాజీ డైరెక్టర్ దందోలు భక్తవత్సల రెడ్డి భౌతికకాయానికి బొజ్జల బృందమ్మ పూలమాల వేసి నివాళులర్పించారు. శ్రీకాళహస్తి మండలం, తొండమానిపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఏపీ సీడ్స్ మాజీ డైరెక్టర్ దందోలు భక్తవత్సల రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ, సతీమణి బొజ్జల రిషితా రెడ్డిలు తొండమానిపురం గ్రామానికి వెళ్లి దందోలు భక్తవత్సల రెడ్డి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా ఉంటామని తెలిపి. కుటుంబ సభ్యలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు ఓదార్చారు. వీరితోపాటు టిడిపి నాయకులు పలువురు పార్థివ దేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## స్వచ్ఛందంగా ఆక్రమణలు తొలగించాలి

### ప్రజా అవసరాల కోసం వారి సంక్షేమ కోసం మాత్రమే తొలగింపు
### రోజు రోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ కోసం చర్యలు తప్పవు

**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 9**



గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలో ఇటీవల కాలంలో ఆర్టీసీ బస్టాండ్ దగ్గర నుండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వరకు కొంత మంది వ్యాపారస్తులు ఇష్టారాజ్యంగా డ్రైనేజీ కాలువలు ఆక్రమించుకొని ఆక్రమణ లపై బంకులను షెడ్యూలను ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా నగర పంచాయతీ కమిషనర్ వెంకట దాసు మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్య, డ్రైనేజీ సమస్య కారణంగా అధికారులు హద్దులు గుర్తించి నోటీసులు కూడా జారీ చేశారు .ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రజల సౌకర్యార్థం కోసం వారి సంక్షేమం కోసం ఆక్రమణం తొలగిస్తున్నాము. ఈనెల 12వ తేదీ తో గడువు ముగిస్తుంది . ఆక్రమణదారులు స్వచ్ఛందంగా ఆక్రమణలు తొలగించాలి లేకుంటే 13వ తేదీ న నగర పంచాయతీ సిబ్బందిచే తొలగించే చర్యలు తీసుకుంటామని కమిషనర్ వెంకటాదాస్ హెచ్చరించారు.

## రాజుపాలెంలో తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమం



**పొదిలి, పెన్ పవర్ నవంబర్ 9**

పొదిలి నగర పంచాయతీ పరిధిలోని రాజుపాలెం గ్రామంలో శని వారం నాడు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పొదిలి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షు లు ముల్లా కుద్దూస్ ఆ గ్రామంలో ఇంటింటికి వెళ్లి రాష్ట్రంలోని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి, తెలుగుదేశం పార్టీలో చేరే విధంగా కృషి చేశారు ఈ కార్యక్రమంలో ప్రసాద్, ఎస్ అంజయ్య, డి లక్ష్మీనారాయణ, రమేష్ తో పాటు ఆ గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకు లు కూడా పాల్గొన్నారు.

## మాలకొండలో అన్నదాన కార్యక్రమానికి విరాళం

**వలేటివారిపాలెం పెన్ పవర్ నవంబర్ 09**

అయ్యవారిపల్లి గ్రామ పంచాయతీలోని మాలకొండ లో వెలిసియున్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి వారికమ సన్నిది లో ప్రతి శనివారం జరిగే అన్నదాన కార్యక్రమానికి బుచ్చిరెడ్డిపాలెం వాస్తవ్యులు పొడపాటి మాలకొండయ్య ధర్మపత్ని రవణమ్మ , మనవడు శ్రీ లక్ష్మీ నరసింహ వెంకట మన్విక్, పుట్టు వెంట్రుకలు సందర్భంగా 1,30,000 వేల రూపాయలను ఆలయ కార్యనిర్వహణాధికారులకు నగదు రూపంలో చెల్లించినారు. శనివారం భక్తుల నుండి వివిధ రూపాల ద్వారా రూ. 11,46,904 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కే వి సాగర్ బాబు ఓ ప్రకటనలో తెలిపారు. ఆలయ అర్చకులు గౌరి శంకర్, నృసింహ చార్యులు స్వామివారిని అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# రాళ్లపాడు కుడికాలువకు వెంటనే నీరు విడుదల చేయాలి

### సీపీఎం ప్రజా పోరు డిమాండ్

**గుడ్లూరు, పెన్ పవర్, నవంబర్ 09**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ, ప్రజా సమస్యలు పరిష్కారం చేయాలని సీపీఎం తలపెట్టిన ప్రజా పోరు గుడ్లూరు మండలంలో రెండవ రోజుకు చేరుకుంది. శనివారం చెంచురెడ్డిపాలెం, బసిరెడ్డిపాలెం, సీతారాంపురం గ్రామాలలో ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగింది. రాళ్లపాడు ప్రాజెక్టు నుండి కుడికాలువకు నీరు విడుదల చేసి దిగువ గ్రామాలైన చెంచిరెడ్డిపాలెం, వెంకంపేట, పూరేటిపల్లి, దారకానిపాడు, గుళ్ళపాలెం గ్రామాలకు నీరు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని సిపిఎం ప్రజా పోరు డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా సీపీఎం గుడ్లూరు ఏరియా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, గ్రామాలలో ప్రజా సమస్యలు పరిష్కారం కాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ప్రభుత్వం పూరేటిపల్లిలో ఎస్సీ కాలనీలో, సిమెంట్ రోడ్లు వేయాలని, కొత్తగా ఇళ్ల స్థలాలు ఇచ్చిన వాటిలో



పక్కా గృహాలు నిర్మించాలని కరెంటు స్తంభాలు వేసి కరెంట్ సప్లై ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ వాగ్దానాలు వెంటనే అమలు చేయాలని, ఇళ్లకు మీటర్లు బిగించే విధానానికి స్వస్తి పలకాలని, ఆయన డిమాండ్ చేశారు.



ప్రజా పోరు యాత్రలో సీపీఎం గుడ్లూరు శాఖ కార్యదర్శి గుత్తి స్టాలిన్, సిపిఎం నాయకులు దామా కృష్ణయ్య, పాలకుర్తి నాగేశ్వరరావు, కొప్పోలు నారాయణ, బీరకాయల వెంకటేశ్వరరావు, రైతులు పాపిరెడ్డి, నర్సారెడ్డి, మహిళలు మార్తాల రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖుల విగ్రహాల ఏర్పాటుపై రాజకీయం ఎందుకు?

### విగ్రహ ఏర్పాటుకు అధికారులు సహకరించకపోతే అవసరమైతే కోర్టుకు వెళతా
### వైసిపి ఇన్చార్జి,మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి



**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల నవంబర్ 9**

బాపట్ల పట్టణంలో ప్రముఖుల విగ్రహాలు ఏర్పాటుకు రాజకీయాలు అంటగట్టడం సరికాదని బాపట్ల వైసిపి ఇన్చార్జ్, మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి కోరారు. శనివారం వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ 2007వ సంవత్సరంకు ముందే ఆర్ అండ్ బి రహదారిగా ఉన్నప్పుడే విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జాతీయ రహదారి అయిన తర్వాత కొత్తగా ఏదైనా విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలంటే అనుమతి కావాలి కానీ అంతకు ముందు ఉన్న విగ్రహాలను తిరిగి అదే స్థానంలో ఏర్పాటు చేసుకోవటానికి అనుమతులు అవసరం లేదన్నారు. కొంతమందికి అవగాహన లేక అనుమతి తీసుకోవాలి కదా అని మాట్లాడుతున్నారని ఆయన వివరణ ఇచ్చారు. బాపట్ల ప్రాంతం నుంచి రాజకీయంగా తనదైన ముద్ర వేసుకున్న స్వర్గీయ శ్రీ కోన ప్రభాకరరావు విగ్రహం ఏర్పాటును ఎవరు అడ్డుకున్న బాపట్ల ప్రజలు వారిని క్షమించరు అన్నారు. బాపట్ల పట్టణాన్ని విద్యా కేంద్రంగా, బాపట్ల పట్టణానికి తాగునీరు అందించిన మహనీయులుగా, గవర్నర్ గా, మంత్రిగా, మూడుసార్లు ఎమ్మెల్యేగా సేవలందించిన ప్రముఖమైన వ్యక్తి శ్రీ కోన ప్రభాకర్ రావు అన్నారు. కేవలం కోన రఘుపతి మీద ఉన్న రాజకీయ కక్షతో కోన ప్రభాకర్ రావు విగ్రహాన్ని వ్యతిరేకించడం సరికాదన్నారు. రాత్రిపూట ఎందుకు విగ్రహం ఏర్పాటు చేయాలి అని కొంతమంది తెలియకుండా మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఉండటం కోసం ఏ పని చేసిన రాత్రి పూట వాహనాల సంచారం తక్కువగా ఉన్న సమయంలోనే చేస్తారని కనీసం ఈ విషయం కూడా ఆ మాట్లాడే వారికి తెలియదా అన్నారు. ఈ విగ్రహ ఏర్పాటుపై ఇప్పటికే జిల్లా కలెక్టర్ ను కలిసి తెలియజేశామని మున్సిపల్ కమిషనర్ తో కూడా మాట్లాడమన్నారు. మున్సిపల్ కమిషనర్ కూడా సానుకూలంగా స్పందించారని, బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మ రాజు విదేశీ పర్యటన నుంచి వచ్చిన తర్వాత వారితో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని తెలియజేశారు అన్నారు. మాకైతే ఏమి తొందరలేదని అందరూ కూడా కోన ప్రభాకర్ రావు విగ్రహ ఏర్పాటుకు సానుకూలంగానే స్పందిస్తారన్నారు. ఒకవేళ అలా జరగకపోతే న్యాయస్థానాలను కూడా ఆశ్రయిస్తామని ఆయన తెలియజేశారు. ఆయన వెంట పట్టణ మండల కన్వీనర్లు కాగిత సుధీర్ బాబు, కోకి రాఘవరెడ్డి యల్లావుల ఏడుకొండలు,నారపరెడ్డి, వడ్డిముక్కల డేవిడ్, జోగి రాజా,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గవిని కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన డాక్టర్ మొర్రి పిచ్చయ్య

**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 9**



గిద్దలూరు మండలం పొడలకుంట పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో హిందీ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న డాక్టర్ మొర్రి.పిచ్చయ్యను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక చేసింది. వీరు యశ్వంత్ ఎడ్యుకేషన్ సొసైటీ స్థాపించి తద్వారా తన వార్షిక వేతనంలో 20 శాతం నిధుల ను వెచ్చించి పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల విద్యాభివృద్ధికి, పాఠశాల భౌతిక మౌలిక సదుపాయాలకు ఖర్చు చేస్తారు ఇదిలా ఉండగా విద్యార్థులకు పోటీ పరీక్షల పట్ల అవగాహన కల్పించి జాతీయస్థాయి పోటీ పరీక్షలకు ప్రోత్సహిస్తూ వారిచే పరీక్షలు వ్రాపిస్తున్నారు. 40 మంది విద్యార్థులు జాతీయ ఉపకార వేతనానికి ఎంపిక కావడంలో ప్రధానపాత్ర పోషించారు. హిందీ సబ్జెక్టులో ఎస్.ఆర్.పి, డి.ఆర్.పీ, కాంప్లెక్స్ సెక్రటరీగా, హిందీ పాఠ్య పుస్తకాల రచయితగా, కొశ్చన్ పేపర్ సెట్టింగ్ కార్యక్రమంలో, రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులకు, సెమినార్ , వర్క్ షాపులకు హాజరవుతున్నారు. గత 15 సంవత్సరాల నుంచి 10.వ తరగతి హిందీ సబ్జెక్టు లో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నారు. విద్యార్థులకు అత్యాధునిక బోధన ఉపకరణాలను ఉపయోగించి విద్యాబోధన చేస్తున్నారు. పాఠశాల విద్యార్థులకు సొంత నిధులతో రవాణా సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు .ప్రభుత్వం అమలు చేయు కార్యక్రమాల్లో క్రియాశీలకంగా పాల్గొంటున్నారు. మార్కాపురం డివిజనల్ బయోమెట్రిక్ నోడల్ ఆఫీసర్, ఈ- హాజర్ మండల నోడల్ పర్సన్ గా, ఐఎఫ్పీ నోడల్ పర్సన్ గా, డీ.సీ.ఆర్ నోడల్ పర్సన్ గా, వి.సి.ఆర్ నోడల్ పర్సన్ గా , ఎన్. ఎమ్.ఎమ్. ఎస్ నోడల్ టీచర్ గా, మోటివేషనల్ స్పీకర్ గా, మండల మానిటరింగ్ టీం లీడర్ గా విధులు నిర్వర్తిస్తూ ఎంతోమంది ఉపాధ్యాయులకు మార్గదర్శకులయ్యారు. తన వృత్తి ధర్మాన్ని పాటిస్తూ సమాజ సేవ , ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేస్తున్నారు. ప్రత్యేకంగా బాలికల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారు. పేరెంట్స్ కమిటీలో ఎక్స్-అఫిసియో మెంబర్ గా ఉంటూ పాఠశాల అభివృద్ధిలో కమిటీ సభ్యులు క్రియాశీలకంగా పాల్గొనే విధంగా చూస్తున్నారు. రెడ్ క్రాస్ మెంబర్ గా క్రియాశీలక పనులు చేస్తున్నారు. పాఠశాలలో స్కౌట్ అండ్ గైడ్ యూనిట్ స్థాపించి విద్యార్థులలో క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక సేవా , సాంస్కృతిక అంశాల పట్ల పూర్తి అవగాహన కల్పిస్తున్నారు. వీరి దగ్గర శిక్షణ పొందిన విద్యార్థులు హిందీ ఉపాధ్యాయులుగా, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగస్తులుగా పనిచేస్తున్నారు. వీరి సేవలు గుర్తించి జాతీయ , రాష్ట్రస్థాయి స్వచ్ఛంద సంస్థలు చాలా అవార్డులను ప్రధానం చేసింది. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్, ఆచార్య, విశ్వగురు, సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత సాఫల్య అవార్డు, మహాత్మా గాంధీ పీస్ అవార్డ్, భారత్ రాజశ్రీ, మహాత్మ జ్యోతిరావు పూలే అవార్డ్, గురు బ్రహ్మ అవార్డు, మదర్ థెరిసా సేవా పురస్కార్, ఆదర్శ ఉపాధ్యాయ, గౌరవ డాక్టరేట్, సర్వేపల్లి పురస్కార్, ఆంధ్ర సేవారత్న పురస్కార్ మొదలైన అవార్డులను ఎన్నో అందుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన డాక్టర్ మొర్రి. పిచ్చయ్య మాట్లాడుతూ తాను రాచర్ల మండలంలోని యడవల్లి గ్రామంలో పాఠశాల విద్య అభ్యసించే సమయంలో ఆనాటి ఉపాధ్యాయుల నైతిక విలువలతో కూడిన విద్యాబోధనే తాను టీచరుగా, సామాజిక సేవకుడిగా తీర్చిదిద్దిదని, తన గురువులందరినీ గుర్తు చేసుకున్నారు. ఈ అవార్డుకు అప్లై చేయించి, మార్గదర్శకత్వం ఇచ్చినటువంటి తన సహోపాధ్యాయులకు, మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవార్డు రావడం తనకు ఆనందాన్ని కలిగించినా, బాధ్యతను పెంచిందన్నారు.

### బుడా చైర్మన్‌గా సలగల రాజశేఖర్ బాబు
## మొదటిసారిగా బాపట్ల జిల్లాలో దళితులకు పెద్దపీట





**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల నవంబర్ 9**

బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా టిడిపి బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గం నియమించారు. తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉండగా పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో పర్యటించి పార్టీని బలోపేతం చేసేందుకు సలగల రాజశేఖర్ చేసిన కృషి నేడు ఫలించిందని పలువురు నాయకులు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు సలగల చేసిన కృషి గుర్తుంచుకోదగినది అన్నారు. సేవా దృక్పథం కలిగిన సలగలకు బుడా చైర్మన్గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు అంతేకాక పార్టీలో కష్టపడిన వారికి పదవులు వాటి అంతట అవే వస్తాయని అనేందుకు ఇదే నిదర్శనమని స్పష్టమవుతుంది ఎన్నికైన సలగల రాజశేఖర్ బాబును పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. బడుగు నాగేశ్వరావు తాడికొండ దయా బాబు నక్కల వెంకటస్వామి మోదుగుల శంకర్ రెడ్డి కలకోట కిషోర్ రెడ్డి పమిడి రవీంద్ర కనుమూరి సాంబమూర్తి రాజు మంతెన కృష్ణమూర్తి రాజు మంతెన గంగరాజు మద్దాల డేవిడ్ ఏపూరి భూపతి రావు పిట్టల వసంత్ రెడ్డి కర్లపాలెం జడ్పిటిసి సభ్యులు పిట్ల వేణుగోపాల్ రెడ్డి మందపాటి డేవిడ్ రాజు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా కీ.శే. పిడతల రంగారెడ్డి 107వ జయంతి



**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 9**



మాజీ శాసన సభా స్పీకర్, మాజీ శాసనమండలి చైర్మన్, మాజీ ఆర్థిక శాఖ మాత్యులు, గిద్దలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలిపిన అభివృద్ధి ప్రదాత, శ్రీ వివేకానంద విద్యాసంస్థలను స్థాపించిన విద్యాదాత పిడతల రంగారెడ్డి 107 వ జయంతి జయంతిని పి ఆర్ కాలనీ సమీపంలోని స్మారక మందిరం లోగల సమాధికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వమత ప్రార్ధనలు చేశారు వారి కోడలు గిద్దలూరు మాజీ శాసన సభ్యురాలు పిడతల సాయి కల్పనా రెడ్డి , వారి సమాధి వద్ద పూలమాలతో నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు అభిమానులు రాజకీయ ప్రముఖులు కార్యకర్తలు పుర ప్రముఖులు శ్రేయోభిలాషులు శ్రీ వివేకానంద విద్యాసంస్థల ప్రిన్సిపల్స్ ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం గా పూర్తి చేయాలి

### గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 9**

తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి తెలుగుదేశం నాయకులకు సూచించారు. శనివారం సాయంత్రం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని ముఖ్య నాయకులతో అశోకరెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి తెలుగుదేశం కార్యకర్త సభ్యత్వ నమోదు చేయటం వలన కలిగే ప్రయోజనాలు ప్రజలకు తెలియచేయాలని రూ. 100 రూపాయల చెల్లింపుతో రూ. 5 లక్షల ప్రమాద భీమా, ఆరోగ్యం, విద్య విషయంలో పార్టీ అన్నీ విధాలుగా అండగా ఉంటుందన్నారు. గత నెల 26వ తేదీన తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి బూతులో సమర్థవంతంగా నిర్వహించాలని త్వరితగతిన అత్యధిక సభ్యత్వాలు పూర్తి చేసి రాష్ట్రంలో గిద్దలూరు తెలుగుదేశం పార్టీకి మంచి గుర్తింపు తీసుకురావాలని తెలుగుదేశం శ్రేణులకు ఆశోక్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, మండల ముఖ్య నాయకులు, క్లస్టర్, యూనిట్ ఇంచార్జ్ లు తదితరులు పాల్గోన్నారు.

## భక్తిశ్రద్ధలతో దీపారాధన

**పొన్నూరు పెన్ పవర్ నవంబర్ 9**

కార్తీక మాసం సందర్భంగా శనివారం పట్టణంలోని శ్రీ సహస్ర లింగేశ్వర స్వామి వారి ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో దీపారాధన చేసి, స్వామి వారికి విశేష పూజలు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా కార్యనిర్వహణాధికారి జి. వి. అమరనాథ్ పర్యవేక్షించారు.



# నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవు దొనకొండ ఎస్సై కే విజయ్ కుమార్





**దొనకొండలో నవంబర్ 09 పెన్ పవర్**

మండల కేంద్రంలో ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ అనుమతి పత్రాలు లేని వాహనాలు మరియు త్రిబుల్ డ్రైవింగ్ వంటి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవంటూ దొనకొండ ఎస్సై కే విజయ్ కుమార్ తెలియజేశారు స్థానిక మూడు రోడ్ల కూడలిలో అంబేద్కర్ సెంటర్ మరియు ఎన్టీఆర్ సర్కిల్ వైఎస్సార్ సెంటర్ నందు వాహనాలు రాకపోకలు రద్దీగా ఉండే ప్రదేశంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకే విజయ్ కుమార్ పోలీస్ సెర్చింగ్ ఏర్పాటు చేశారు ఇందులో భాగంగా కొందరికి పెనాల్టీలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దొనకొండ లో యాక్సిడెంట్లు జరుగుతున్న దృష్ట్యా సంఘటనలో ఆటో బోల్తా పడి ఒక వ్యక్తి మరణించడం జరిగిందని. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా మీరు తగు సూచనలతో మేము ఇచ్చిన సూచనలుతో మీరు వాహనాలు నడపాలని తెలియపరిచారు అలాగే అపరిచితులు ఎవరైనా మీ దృష్టికి వస్తే రాత్రిపూట వాహనం నడిపే వాళ్ళు మా స్టేషన తెలియపరచి మాకు మీరు వారి యొక్క సమాచారం ఇవ్వాల్సిందిగా తెలిపారు అనంతరం ఆటో డ్రైవర్లతో కొద్దిసేపు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు అలాగే డ్రైవర్లంతా యూనిఫామ్ ఏసుకొని బండి కాగితాలు డ్రైవింగ్ లైసెన్సులు తప్పక మీ వద్ద ఉంచుకోవాలని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కే విజయకుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపోరును విజయవంతం చేయండి



**పలమనేరు నవంబరు 09,(పెన్ పవర్)**

మున్సిపల్ పరిధిలోని సిపిఎం పార్టీ కార్యాలయం నందు శనివారం పోస్టల్ ఆవిష్కరణ జరిగింది.నవంబరు ఎనిమిదో తేదీ నుండి 14వ తేదీ వరకు ప్రజాపోరు జరుగుతున్నదని సిపిఎం పట్టణ కార్యదర్శి జె గిరిధర్ గుప్తా పిలుపునిచ్చారు. ప్రజాసమస్యల పైన ఇంటింటికి నాయకులు కార్యకర్తలు ప్రచారానికి వస్తున్నారని,ఎనిమిదో తేదీ నుండి 13 తేదీ వరకు ప్రజా సమస్యల పైన వచ్చిన అర్జీలను14వ తేదీన ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించ బడుతుందన్నారు. ప్రజాపోరు పై ఎమ్మార్వో కార్యాలయంలో 14వతేదీ ధర్నా జరుగుతుందని, కావునప్రజలందరూ భాగస్వామ్యం కావాలని,ఈ ధర్నాని విజయవంతం చేయాలని కోరారు. ఇందులో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఈశ్వరయ్య, పట్టణ శాఖ కార్యదర్శి రాజా, మహిళా శాఖ కార్యదర్శి జయంతి, ధనమ్మ, బిల్డింగ్ కార్మికులు లక్ష్మయ్య రవి తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణులకు ప్రత్యేక వైద్యపరీక్షలు



**పలమనేరు నవంబరు 09,(పెన్ పవర్)**

నియోజకవర్గ పరిధి గంగవరం ప్రధాన వైద్యులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష అభియాన్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఆయన పరిధిలోని గర్భవతులను అందరినీ ఆసుపత్రికి పిలిపించి అవసరమైన రక్తపరీక్షలు నిర్వహించి హిమోగ్లోబిన్ శాతాన్ని తెలియజేశారు. అలాగే గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన ఆహారం గురించి తెలియజేశారు. అలాగే ప్రతి గర్భవతి ఏబిహెచ్ఏ నెంబర్ లింక్ చేసుకోవాలని, అలాగే కాన్పు ప్రభుత్వ ఆసుపత్రిలోనే చేసుకోవాలని సూచించారు. కాన్పు అయిన వెంటనే జనన ధ్రువీకరణ పత్రమును అలాగే వారి ఖాతా నందు వెయ్యి రూపాయలు జమ చేస్తారని, ఈఅవకాశాన్ని ప్రతి ఒక్క గర్భవతి వినియోగించుకోవాలని తెలిపారు.ఆయన వెంట హెల్త్ సూపర్ వైజర్ జ్యోతీశ్వర్, ఆశాలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సత్వర న్యాయం న్యాయసేవాధికార సంస్థ లక్ష్యం

**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, నవంబర్ 9**



న్యాయ సేవల దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక కోర్టు ఆవరణలో మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి కె. భరత్ చంద్ర అధ్యక్షతన న్యాయ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా, సామాజికంగా, ఏ ఇతర కారణాల వల్లనైనా వెనుకబడిన వాళ్లకి న్యాయం అందకుండా ఉండే పరిస్థితులను రూపుమాపడానికి న్యాయ సేవాధికార చట్టం 1995 నవంబర్ 9న ఏర్పాటు చేశారన్నారు. ఈసందర్భంగానే ప్రతి సంవత్సరం నవంబర్ 9న న్యాయ సేవల దినోత్సవం జరుపుతున్నామన్నారు. ఈచట్టం పురస్కరించుకొని సుప్రీం కోర్టు నుండి దిగున స్థాయి కోర్టు వరకు న్యాయ సేవాధికార సంస్థలు ఏర్పాటు చేసి వీటి ద్వారా పేదలకు ఉచితంగా న్యాయ సహాయం అందించడమే కాకుండా వారికి ఉన్న వివాదాలకు ప్రభుత్వం తరపున ఉచితంగానే న్యాయవాదిని నియమించి కేసులను న్యాయస్థానంలో నడిపించుకోవడానికి అవకాశం కల్పించారన్నారు. లోక్ ఆదాలాత్,న్యాయ సేవాధికార సంస్థ అందిస్తున్న సేవలు మరియు హెల్ప్ లైన్ 15100 నెంబర్ పై అవగాహన కలిగించారు. ఈదినోత్సవమును పురస్కరించుకొని మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో వినికిడి లోపం ఉన్న దివ్యాంగులకు న్యాయమూర్తి చేతులు మీదగా వినికిడి యంత్రాలను పంపిణి చేశారు. కార్యక్రమంలో కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్, బార్ అసోసియేషన్ కార్యదర్శి మోహన్, వైస్ ప్రెసిడెంట్ బాల నారాయణ, న్యాయవాదులు పాశం పిచ్చయ్య, సాదు కొండలరావు, షేక్ సుమైర్, పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, మానవత జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి శ్రీనివాసులు, కనిగిరి అధ్యక్షులు టి శ్రీనివాస్, సహా అధ్యక్షులు అరుణోదర్, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# మహా సత్సంగానికి ఎమ్మెల్యే అశోక్ రెడ్డిని ఆహ్వానిచ్చిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు




**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 9**

గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆయన నివాస గృహము నందు ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ సభ్యులు మహా సత్సంగానికి పాలుగుల్ల పురుషోత్తం రెడ్డి లు విజయవాడలోని బబ్బూరి గ్రౌండ్స్ పున్నమిఘాట్ భవానిపురం నందు జరిగే మహా సత్సంగానికి ఆహ్వాన పత్రిక ఇచ్చి ఆహ్వానించారు ఎమ్మెల్యేమత్తుముల అశోక్ రెడ్డి చేతులమీదుగా గోడ పత్రిక విడుదల చేశారు ఈ మహా సత్సంగం ఈ నెల 13వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు ప్రారంభమవుతుందని ముఖ్య అతిథులుగా ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఆధ్యాత్మికవేత్త రవిశంకర్ గురూజీ హాజరవుతున్నారని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్స్ బి యస్ నారాయణరెడ్డి పాలుగుల్ల పురుషోత్తం రెడ్డి లు ఆయనకు తెలిపారు గిద్దలూరు పట్టణ, చుట్టు పరిసర ప్రాంత ప్రజలు మహా సత్సంగంలో పాల్గొని సత్సంగము గానము జ్ఞానము, ధ్యానము లో పాల్గొని తరించి రవిశంకర్ గురూజీ ఆశీర్వాదాలు పొందాలని కోరారు ఈ కార్యక్రమములో అర్ధవీడు తిరుపతిరెడ్డి ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు పాల్గొన్నారు.

# 17 మద్యం బాటిళ్లు పట్టివేత

**సింగరి పల్లి కు చెందిన ఒక వ్యక్తి అరెస్టు.**

**కొమరోలు నుంచి బేస్తవారిపేట మండలం సింగరి పల్లి కి తరలిస్తున్న వ్యక్తిపై మార్గమధ్యంలో దాడి చేసిన కొమరోలు ఎస్సై సిబ్బంది.**

**అతని వద్ద నుంచి 17 మద్యం బాటిల్లు స్వాధీనం, అరెస్టు.**




**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 9**

కొమరోలు నుంచి బేస్తవారిపేట మండలం సింగరి పల్లెకు అక్రమంగా మద్యం బాటిల్లు తరలిస్తున్న వ్యక్తిపై కొమరోలు ఎస్సై వెంకటేశ్వర్లు నాయక్ తమ సిబ్బందితో కలిసి మార్గమధ్యంలో దాడి చేసి అతని వద్ద నుంచి 17 మద్యం బాటిల్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటన శనివారం సాయంత్రం కొమరోలు మండలం హనుమంతురాయనిపల్లె గ్రామ సమీపంలో జరిగింది .ఎస్ఐ వెంకటేశ్వర్లు నాయక్ తెలిపిన వివరాల మేరకు బేస్తవారిపేట సింగరి పల్లి కు చెందిన ఒక వ్యక్తి కొమరోలుకు వచ్చి 180 ఎం.ఎల్ సామర్థ్యం గల 17 మద్యం బాటిల్లు కొనుగోలు చేసి సింగర్ పల్లెకు తరలించేందుకు ఏర్పాటు చేసుకున్నాడు. సదరు సమాచారం తెలియడంతో కొమరోలు ఎస్సై వెంకటేశ్వర్లు నాయక్ తన సిబ్బందితో హనుమంతురాయనిపల్లె గ్రామ సమీపానికి చేరుకొని ఆ దారిలో వెళుతున్న సింగర్ పల్లి గ్రామానికి చెందిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని పరిశీలించారు. అతని వద్ద 180 మిల్లి లీటర్ల సామర్థ్యం గల 17 మద్యం బాటిళ్లు కనిపించాయి. దీనితో తాము మద్యం బాటిల్లు స్వాధీనం చేసుకొని ,ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేశామని ఎస్సై వెంకటేశ్వర్లు నాయక్ తెలిపారు. నాటు సారా తయారీ ,విక్రయాలు, సామర్థ్యానికి మించి మద్యం బాటిల్లు కలిగి ఉండటం, విక్రయించటం చట్టరీత్యా నేరమని ఆయన తెలిపారు. అక్రమాలకు పాల్పడుతున్న వారి సమాచారం తమకు తెలియజేసి సహకరించాలని ఎస్సై వెంకటేశ్వర్లు నాయక్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# టీవీఎస్ కంపెనీకి 50 మంది ప్రకాశం విద్యార్థులు ఎంపిక






**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 9**

రెండు లక్షల నలభై వేల రూపాయల వార్షిక వేతనంతో 50 మంది ఫైనల్ ఇయర్ విద్యార్థులు టీవీఎస్ బ్రేక్స్ ఇండియా లిమిటెడ్ కి ఎంపికైనట్లు ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ టెక్నికల్ డైరెక్టర్ డా. కె. విజయ్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం కంపెనీ హెచ్ ఆర్ రాజమోహన్ కాలేజీలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో 64 మంది విద్యార్థులు హాజరుకాగా 50 మంది ఉద్యోగార్థులుగా నిర్ణయించారని డా. విజయ్ తెలిపారు. డిసెంబర్ నెలాఖరులోగా ఎంపికైన వారు చెన్నైలోని టీవీఎస్ కంపెనీలో జాయిన్ కావలసి ఉంటుందని రాజమోహన్ పేర్కొన్నారు. డిగ్రీ వచ్చేవరకు నెలకు 14 వేల వేతనంతో పాటు ఉచిత రవాణా వసతి కల్పిస్తుందన్నారు. డిగ్రీ కంపెనీకి అందించగానే ఏడాదికి రెండు లక్షల వేతనానికి ప్రమోట్ చేస్తామని హెచ్ఆర్ వెల్లడించారు. ప్రముఖ కార్పొరేట్ కంపెనీకి ఒకేసారి 50 మంది ఎంపిక కావడం కాలేజీ విద్యార్థుల సమర్థతకు తార్కానమని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య హర్షం వ్యక్తం చేసారు. ఇంటర్వ్యూ కార్యకలాపాలను కాలేజీ అకాడమిక్ ఇంచార్జ్ మీరావలి, మెకానికల్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కే. కోటయ్య ప్లేస్మెంట్ కార్యాలయ ఇంచార్జ్ సుమలతలు పర్యవేక్షించారు.

# తిరుమలలో చీరాల ఎమ్మెల్యే కొండయ్య, సినీ హీరో నిఖిల్ సిద్దార్థ్ కుటుంబ సభ్యులు




**చీరాల, నవంబర్ 09, పెన్ పవర్**

తిరుమల.. తిరుపతి శ్రీవారి సన్నిధిలో, హీరో నిఖిల్ సిద్దార్థ్ కుమారుడి పుట్టు వెం ట్రుకలను, ఏడుకొండల వెంకటేశ్వరస్వామికి, సమర్పించే శుభ కార్యక్రమానికి, హీరో నిఖిల్ మామయ్య, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య హజరైయ్యారు. అనంతరం హీరో నిఖిల్ సిద్దార్థ్ దంపతు లు, ఎమ్మెల్యే కొండయ్య పెద్ద కుమారుడు, హీరో నిఖిల్ బావ గౌరి అమర్నాథ్, కుటుంబ స భ్యులతో కలిసి, కలియుగ ప్ర త్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వా మి వారిని దర్శించుకున్నారు. వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో, వారు స్వామి వారి సేవలో పాల్గొన్నారు. తితి దే అధికారులు, వారికి మర్యా ద పూర్వక స్వాగతం పలికి, దర్శన ఏర్పాట్లు చేశారు.వీరికి రంగ నాయకుల మండపం లో, పండితులు ఆశీర్వచనం చేసి, స్వామి వారి తీర్థ ప్రసా దాలను అందజేశారు.

## ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పై

# పోలీసులు కేసు నమోదు





NOTICE FOR APPEARANCE BY THE POLICE

SUB-INSPECTOR OF POLICE
YERRAGONDAPALEM. P.S
PRAKASAM (DIST.)

**ఆర్ సి ఇన్ చార్జీ యర్రగొండపాలెం పెన్ పవర్ నవంబర్ 9**

గత నెల 9న మంత్రి లోకేష్ పై పేకాట క్లబ్బుల పై కమిషన్ వసూలు అనిలో పోస్ట్ పెట్టడంపై స్థానిక ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పై స్థానిక పోలీసు స్టేషన్లో కేసు నమోదైంది.యర్రగొండపాలెంకు చెందిన టీడీపీ పంచాయితి వార్డు మెంబర్ చేదూరి కిశోర్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేశామని పోలీసులు చెప్తున్నారు. 41 క్రింద ఎమ్మెల్యే చంద్రశేఖర్ కి నోటీసులు ఇచ్చి స్టేషన్ బెయిల్ ఇచ్చిన పోలీసులులో పోస్టు పెట్టిన డివైజ్ ను తమకు స్వాధీనం చేయాలని, ఆ డివైజ్ ను కోర్టులో ప్రవేశపెట్టాలని ఎమ్మెల్యే చంద్రశేఖర్ కు తెలిపిన పోలీసులు.దింతో యర్రగొండపాలెం రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి.నిన్న మొన్నటి వరకు కార్యకర్తలపై,నాయకులపై కేసులు పెడుతున్నారని విమర్శలు వినపడుతున్న నేపధ్యంలో ఎమ్మెల్యే తాటిపర్తి పై కేసుపెట్టడం చర్చాంశనీయంగా మారింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతు తనపై నియోజకవర్గంలోని ఐదు స్టేషన్లలో కూడా టిడిపి కార్యకర్తలతో కేసులు పెట్టించినట్లు తెలిసిందని,పెద్దారవీడు పోలీసుస్టేషన్ నుండి సమాచారం అందిందని వివరించారు.అయితే అక్రమ కేసులకు భయపడేది లేదని తాము రాష్ట్ర డిజిపి ని కలిసి ఫిర్యాధు చేయనున్నట్లు తెలిపారు.

# వ్యభిచారం గృహం పై పోలీసుల దాడి

**ఇద్దరు విటులు ఇద్దరు బాధితులను అదులోకి**

**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 9**

గిద్దలూరు పట్టణంలోనికొప్పువారి వీధిలో వ్యభిచారం నిర్వహిస్తున్న ఒక ఇంటి పై శనివారంనాడు గిద్దలూరు అర్బన్ సీఐ సురేష్ దాడులు నిర్వహించి వ్యభిచార నిర్వహకులు బోయ నాగరాజు , సాలమ్మ లతో పాటు ఇద్దరు విటులు మరో ఇద్దరు బాధితులను అదులోకి తీసుకొన్నారు. నిర్వా హకుల మీద కేసు నమోదు చేశారు.

# ఓటర్ల జాబితా స్పెషల్ డ్రైవ్ కార్యక్రమానికి 74 దరఖాస్తులు

### కొత్త ఓటర్ల నమోదుకు 32 దరఖాస్తులు, సవరణలకు 31 దరఖాస్తులు, చేర్పులు మార్పులకు 11 అర్జీలు







**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 9**

కొమరోలు మండలంలో శనివారం నిర్వహించిన ఓటర్ల జాబితా స్పెషల్ డ్రైవ్ కార్యక్రమానికి 74 దరఖాస్తులు అందాయని తాసిల్దార్ డి భాగ్యలక్ష్మి తెలిపారు.ఓటర్ల జాబితాలో సవరణలు చేయుటకు కొమరోలు మండలంలో శని, ఆదివారాలలో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నారు . అందులో భాగంగా కొమరోలు మండలంలో గల 41 పోలింగ్ స్టేషన్లో శనివారం స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించారు.ఆ సందర్భంగా తమకు ఓటు హక్కు కల్పించాలని కోరుతూ 32 మంది ఫారం 6 లో దరఖాస్తులు చేసుకున్నారు .ఓటరు జాబితాలో సవరణలు చేయాలని కోరుతూ మరో 31 మంది ఫారం 8 ద్వారా దరఖాస్తు చేసుకోగా, చేర్పులు మార్పులు కోరుతూ ఫారం 7 ద్వారా ఇంకో 11 మంది దరఖాస్తులు చేసుకున్నారని ఆమె తెలిపారు. కొమరోలు గ్రామపంచాయతీ పరిధిలో తొమ్మిది పోలింగ్ స్టేషన్లో ఉన్నాయి.వాటిల్లో ప్రభుత్వ హైస్కూల్లో ఏడు పోలింగ్ కేంద్రాలు, మండల ప్రాథమిక పాఠశాలలో రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు .కాగా ఈనెల 10వ తేదీ ఆదివారం కూడా స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రామ్ నిర్వహిస్తామని అందువల్ల ప్రజలు ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ భాగ్యలక్ష్మి తెలిపారు .శనివారం నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాల్లో భాగంగా తాటిచెర్ల, తదితర గ్రామాలలోని పోలింగ్ స్టేషన్లను తాసిల్దార్ భాగ్యలక్ష్మి సందర్శించి పరిశీలించి, నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

# అక్రమ వడ్డీ వ్యాపారాలు చేస్తే చర్యలు తప్పవు

**సిఐ నరసింహరాజు హెచ్చరిక.**

**పలమనేరు నవంబరు 09,(పెన్ పవర్)**



పలమనేరు పరిసర ప్రాంతాల పరిధిలోని సామాన్య ప్రజలవద్ద అధిక వడ్డీలతో ఎవరైనా ఇబ్బందులకు గురిచేస్తే చట్టప్రకారం కఠినచర్యలు తప్పవని సి.ఐ.నరసింహరాజు హెచ్చరించారు. ప్రభుత్వ అనుమతితో చట్టపరమైన నిబంధనలకు లోబడి ఫైనాన్స్ నిర్వహించాలన్నారు. పట్టణంలో ఎటువంటి అనుమతులు లేకుండా ఫైనాన్స్ నిర్వహించినా, అధిక వడ్డీలతో సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ గట్టిగా హెచ్చరించారు. ఈ సందర్భంగా సి ఐ నరసింహారాజు మాట్లాడుతూ.. ప్రజల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకొని వడ్డీలకు డబ్బులు ఇచ్చి వారి నుండి అధిక వడ్డీ వసూలు చేసే వ్యాపారులపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. ప్రజలు తమకున్న అత్యవసర పరిస్థితి,తాత్కాలిక అవసరాల కోసం అధిక మొత్తాల్లో అవసరానికి మించి అధిక వడ్డీలకు అప్పుచేసి,ఆ తరువాత అప్పులు, అధిక వడ్డీలు చెల్లించలేక ఆత్మహత్యలకు పాల్పడి తమ కుటుంబాలను ఇబ్బందులకు గురి చేయవద్దని సిఐ కోరారు. ప్రభుత్వ అనుమతితో చట్టపరమైన పద్ధతులలో ఫైనాన్స్ నిర్వహించే వారిని మాత్రమే నమ్మాలని, ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకపోయినా అక్రమ ఫైనాన్సు వ్యాపారం నడిపేవారి వివరాలు పోలీస్ కార్యాలయంలో తనకు సమాచారం ఇవ్వొచ్చని,లేదా డయల్ 100కు పిర్యాదు చేయాలని సిఐ కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచడంతో పాటు సమగ్ర విచారణ చేసి బాధితులకు న్యాయం చేయడం లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని ఆయన తెలిపారు.చట్ట విరుద్ధంగా, అధిక వడ్డీ రేట్లతో సామాన్యులపై దౌర్జన్యం చేసినా, ఇళ్లకు సంబంధించి షాపులకు సంబంధించి, భూమికి సంబంధించి,పత్రాలు పెట్టుకుని,వారి వద్ద నుంచి అధిక వడ్డీ వసూలు చేసే వారిని హింసించినా, వీటి పైన ఫిర్యాదు వస్తేచట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.



# టౌన్‌లో ప్రక్షాళన...!?

## 15రోజుల్లో ఇంటి ప్లాన్


## ప్రభుత్వ నిర్ణయంతో సర్వత్రా హర్షం...

**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 09**

మునిసిపల్ టౌన్‌ప్లానింగ్ విభాగంలో సమూల మార్పులకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.అన్ని పత్రాలున్నా ఇళ్ల నిర్మాణానికి అనుమతి లభించక విసిగెత్తిపోయే పరిస్థితులకు తెరదించి, దరఖాస్తు చేసిన 15 రోజుల్లోగా అన్ని దశలు దాటి ప్లాన్ కు అనుమతి లభించేలా చర్యలు తీసుకోనుంది. ఇప్పటి వరకు అనధికార నిర్మాణాలకు అండదండలు.. అక్రమ భవనాల క్రమబద్ధీకరణ.. అడుగడుగునా ఆమ్యామ్యాలు.. అడిగినంత ఇవ్వకపోతే వేధింపులు.. ఇవీ కార్పొరేషన్లు, పురపాలక సంఘాల్లోని పట్టణ ప్రణాళిక (టౌన్ ప్లానింగ్) విభాగంలో కొనసాగుతున్న బాగోతాలు. టౌన్ ప్లానింగ్ సిబ్బంది తీరుపై విసిగి వేసారిపోతున్న జనం ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తున్నారు. దీంతో పట్టణ ప్రణాళిక విభాగంలో అక్రమాలను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. అడుగడునా ప్లాన్ లభించటానికి జరుగుతున్న జాప్యం పై ఆరా తీసింది. దీంతో పాటు గత ప్రభుత్వం వినియోగించిన సాఫ్ట్‌వేర్‌ను ఆధునికరించి ప్రజలకు సత్య సేవలు అందించటానికి సింసిద్ధమైంది.

**15 రోజుల్లోనే... అనుమతులు :**

చిలకలూరిపేట:టౌన్ ప్లానింగ్ విభాగంలో మార్పులు తెచ్చి అనుమతులు వేగంగా ఇస్తుండ డంతో నిర్మాణ రంగానికి మేలు జరుగుతోంది,. సామాన్యులు ఇల్లు కట్టుకోవాలంటే గతంలో ఎన్నో ఇబ్బందులుండేవి. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. పత్రాలు సరిగా ఉంటే 15 రోజుల్లోనే అనుమతులు మంజూరవుతున్నాయి. అక్రమ నిర్మాణాలతో సమస్యలను కొని తెచ్చుకోవద్దు. అవసరమైతే అధికారులను సంప్రదించవచ్చు. క్షేత్రస్థాయిలో అక్రమ నిర్మాణాలు జరగకుండా, అనుమతులు తీసుకున్నవారు నిబంధనల ప్రకారం వ్యవహరించేలా పర్యవేక్షణ కొనసాగుతుంది.




## ప్రకటించిననామినేటెడ్ పదవుల్లో

# జనసేన తగిన ప్రాధాన్యత

### జనసేన పార్టీ విధేయులకు పెద్దపీట

### జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి

### పదవులు పొందిన వారికి

### అభినందనలు తెలిపిన బాలాజి



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 09**

కూటమి ప్రభుత్వంలో జనసేన కు నామినేటెడ్ పదవుల్లో సరైన ప్రాతినిధ్యం లభించిందని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లో జనసేన పార్టీకి తగిన ప్రాధాన్యత లభించిందని శనివారం ఆయన కార్యాలయలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో హర్షం ప్రకటించారు. ప్రకటించిన 59 పోస్టుల్లో 10 పోస్టుల్ని మిత్రపక్షం జనసేనకు కేటాయించారని బాలాజి వెల్లడించారు. జనసేనకు కేటాయించిన పదవులు పొందిన వారందరూ జనసేనలో ఆరంభం నుంచి పనిచేస్తున్నవారు, పార్టీకి విధేయులుగా ఉన్న వారే ఉన్నారని పేర్కొన్నారు.

**పార్టీ విధేయులకు సరైన ప్రాతినిధ్యం...**

శనివారం ప్రకటించిన జాబితాలో పొత్తు ధర్మాన్ని పాటించి కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేసిన వారికి ఇందులో గుర్తింపు లభించిందని బాలాజి వెల్లడించారు. ప్రకటించిన రెండో జాబితాలో కూటమి ప్రభుత్వం నామినేటేడ్ పదవుల రెండో జాబితాలో జనసేనకు కేటాయించిన పదవులు. ఏపీ తూర్పు కాపు వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - పాలవలస యశస్వి,. ఏపీ అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - చిలకలపూడి పాపారావు, ఏపీ మెడికల్ సర్వీసెస్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - చిల్లపల్లి శ్రీనివాస రావు,ఏపీఎస్ఆర్టిసి రీజనల్ బోర్డు ఛైర్మెన్ రెడ్డి అప్పల నాయుడు, అనంతపూర్ - హిందూపూర్ అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ - టిసి . వరుణ్ ,కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ - తుమ్మల రామస్వామి, శ్రీకాకుళం అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ - కోరికన రవికుమార్, ఏపీ క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - వి. సూర్యనారాయణ రాజు ( కనకరాజు సూరి), ఏపీ స్టేట్ కాపు వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - కొత్తపల్లి సుబ్బారాయుడు. ఏపీ మాల వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ - డాక్టర్ పెదపూడి విజయ్ కుమార్ ఉన్నారని బాలాజి తెలిపారు. కొత్తగా పదవులు పొందిన వారికి బాలాజి అభినందనలు తెలిపారు. జనసేన అధినేత పవన్ ఆశయాలకు అనుగుణంగా పాలన కొనసాగించాలని, ప్రజా సంక్షేమం, క్షేయస్సుకు పాటు పడాలని ఆకాంక్షించారు.

# తెలుగుదేశం కేంద్ర కార్యాలయానికి సమస్యలతో పోటెత్తిన బాధితులు...

### తెలుగుదేశం కేంద్ర కార్యాలయంలో ప్రజా దర్బార్'లో భాగంగా ఫిర్యాదుల స్వీకరణలో పాల్గొన్న ప్రత్తిపాటి, వర్ల రామయ్య





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 09**

తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్ కు ప్రజలు సమస్యలతో పోటెత్తారు. అర్హతలు ఉన్నా గత ఐదేళ్లుగా ప్రభుత్వ పథకాలు దక్కనివారు, వైకాపా నేతల భూకబ్జా బాధితులు, వివిధ తీవ్ర సమస్యలతో సతమతమవుతున్నవారు అర్జీలు ఇచ్చేందుకు తరలివచ్చారు. మాజీ మంత్రి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు, ప్రస్తుత ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పొలిటి బ్యూరో సభ్యులు వర్ల రామయ్య తో కలిసి వారితో ఆత్మీయంగా మాట్లాడి వినతులు స్వీకరించడం జరిగింది. వారి బాధలను శ్రద్ధగా ఆలకించి తగు న్యాయం చేస్తామని భరోసా కల్పించడం జరిగింది. బాధితుల సమస్యలపై అధికారులతో మాట్లాడి సత్వరమే పరిష్కరించాలని ఆదేశాల ఇవ్వడం జరిగింది.



# రిటైర్డ్ తెలుగు పండిట్ మృతికి ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ నివాళి

**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 09**

స్థానిక ఆర్ వి ఎస్ సి వి ఎస్ హైస్కూల్ రిటైర్డ్ హెడ్ మాస్టర్,తెలుగు పండిట్ కొన్ని వేల మంది విద్యార్థులకు ఉన్నత విలువలు గల విద్యా బుద్ధులను నేర్పిన ఉపాధ్యాయిని పిసుపాటి జయ రామలక్ష్మి శేష సువర్చల స్వర్గస్తులైనారు. ఈ విషయం తెలుసుకొని పండరీపురం లోని వారి స్వగృహం వద్ద ఉన్న వారి పార్థివ దేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ వారివెంట ఏవీఎం సుభాని , పఠాన్ నజీర్ కూడా పాల్గొని నివాళు లర్పించారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com